


# నేటిధాత్రి®
తెలుగు వార్త పత్రిక





శుక్రవారం 27-02-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 283 రూ॥ 6.00


# హైదరాబాద్ రూపురేఖలు మార్చే ప్రాజెక్టుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్






మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

- మార్చి 31 నాటికి మెట్రో ఫేజ్-1 స్వాధీనం
- మెట్రో రెండోదశ పనులకు కేంద్రానికి డీపీఆర్ సమర్పణ
- రూ.722 కోట్లతో మంజీరా నీటి సరఫరా పథకం ఆధునికీకరణ
- జీహెచ్ఎంసీ పరిధిలో 300కి.మి. రోడ్లకు మరమ్మతులు
- మెట్రో విస్తరణ పనుల ఖర్చు చెరి సగం భరించనున్న కేంద్రం, రాష్ట్రం
- కోకాపేటలో నియోపోలిస్ రిజర్వాయర్
- హెచ్ఎండీఏ పరిధి మరో నాలుగు గ్రామాలకు విస్తరణ
- మెట్రోను ఎయిర్‌పోర్టు, ఫ్యూచర్ సిటీ వరకు విస్తరణకు ప్రణాళికలు

**హైదరాబాద్, నేటిధాత్రి:**
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ మంత్రివర్గం తాజాగా కొన్ని అభివృద్ధి ప్రాజె క్టులను ఆమోదించింది. వీటిల్లో హైదరాబాద్ మెట్రో ఫేజ్-1 స్వాధీనంతో పాటు, ఫేజ్-2 పనులు వేగిరం చేయడం కూడా వుండటం విశేషం. ఈ సేకరణ ప్రక్రియకు సుమారు రూ.15వేల కోట్లు అవసరం కానుంది. ఇందులో కంపెనీ చెల్లించాల్సిన అప్పు కూడా వుంది. ఇవికాకుండా రూ.722 కోట్లు ఖర్చయ్యే మంజీరా నీటిసరఫరా పథకం ఆధునికీకరణ, రూ.282కోట్ల విలువైనఉస్మాన్‌సాగర్ పైప్‌లైన్‌ల అప్‌గ్రే డింగ్‌లతో పాటు జీహెచ్ఎంసీ పరిధిలో 300 కిలోమీటర్ల రోడ్లను రూ.3145కోట్ల వ్యయంతో రెండోదశ సమగ్ర మరమ్మతు పనులు చేపట్టే ప్రతిపాదనలకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది.

162.5 కిలోమీటర్ల పొడవున్న రెండోదశ మెట్రో పనుల విస్తరణకు సంబంధించిన డీపీఆర్‌ను కేంద్రం తుది అనుమతి కోసం ప్రభుత్వం సమర్పించింది. ఫేజ్‌2ఎ కింద 76.4 కిలోమీటర్ల మేర మెట్రో విస్తరణ చేపడతారు. ఇందులో 36.6 కిలోమీటర్ల విమానాశ్రయ కనెక్టివిటీ (నాగోల్ నుంచి ఆర్‌జీఐఏ), పాతబస్తీని అనుసంధానించడంతో పాటు పటాన్‌చెరు, హయత్‌నగర్‌ల వరకు విస్తరణ ప్రతి పాదనలు కూడా ఇందులో వున్నాయి. ఫేజ్‌2బి కింద 86.1 కిలోమీటర్ల పొడవున్న ఫ్యూచర్‌సిటీ, షామీర్‌పేట్ విస్తరణ ప్రతిపాదనలు కూడా వున్నాయి. అంతేకాకుండా ఈ ఏడాది మార్చి 31 నాటికి ఎల్ అండ్ టి నుంచి పూర్తిగా మెట్రోను స్వాధీనం చేసుకోవాలన్న ప్రతిపాదనను కూడా మంత్రిమండలి ఆమోదించింది. మెట్రో విస్తరణ పనుల ఖర్చును 50:50 ని ష్పత్తి లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడతాయి. మంజీర ఫేజ్‌1,2 పథకాలను మరింత ఆధునికీకరించేందుకోసం రూ.722 కోట్లు మంజూరుకు కూడా కేబినెట్ ఓకే చెప్పింది. ప్రస్తుతం వున్న పైప్‌లైన్లు 1960 నుంచి 1980 మధ్యకాలంలో వేసినవి. ఉస్మాన్‌సాగర్‌నుంచి తాగునీటి సరఫ రా పైప్‌లైన్లను ఆధునికీకరించేందుకు ప్రభుత్వం రూ.282కోట్లు కేటాయించింది. దీనివల్ల నీటి సరఫరాలో 30శాతం వర కు పంపిణీ నష్టాలను నివారించవచ్చు. ఇక మూసీనది పునరుద్ధరణ పథకం కింద మల్లన్నసాగర్ 2,3 దశల ఎత్తిపోతల పథకాలకోసం ప్రభుత్వం శంకుస్థాపన చేసింది. దీనిద్వారా మూసీనది పునరుద్ధరణతో పాటు, జంటనగరాలకు తాగునీటిని సరఫరా చేయవ చ్చు. ఇక కోకాపేటలో నియోపోలిస్ రిజర్వాయర్ నిమిత్తం భూమిని ప్రభుత్వం కేటాయించింది.నియోపోలిస్ అభివృద్ధికోసం ఈ రిజర్వాయర్‌ను నిర్మించనున్నారు. నగర పరిధిలో రోడ్ల విస్తరణ ప్రాజెక్టులకోసం రక్షణశాఖ నుంచి సేకరించనున్న 42 ఎకరాలకు ప్రతి గా 153 ఎకరాల భూమిని రక్షణ మంత్రిత్వశాఖకు బదలాయించడానికి కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. వీటితో పాటు హెచ్ఎండీఏ పరిధిని నాలుగు గ్రామాల పరిధికి విస్తరించనున్నారు. ఈ గ్రామాలు వరుసగా చిట్టిగూడ, యావ పూర్, టేకులపల్లి, ఎక్తల. కాగా జీహెచ్ఎంసీ పరిధిలోని 300 కిలో మీటర్ల రోడ్ల అప్‌గ్రేడ్ మరియు నిర్వహణకోసం రూ.3145 కోట్లు ప్రభుత్వం కేటాయించింది.

2047 నాటికి తెలంగాణను మూడు ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా రూపుదిద్దే లక్ష్యంతో చేపట్టిన "తెలంగాణ రైజింగ్ -2047" విజన్‌లో భాగంగా ప్రభుత్వం ఈ మెట్రో, నీటి ప్రాజెక్టులకు
అ త్యంత ప్రాధాన్యతనిచ్చింది. ఈ ప్రాజెక్టులకోసం పెట్టుబడి పెట్టే ప్రతి రూపాయి...రాష్ట్ర జీడీపీనిపెంచే రీతిలో పెట్టుబడులు పెద్దఎత్తున ఆకర్షించేందుకు ఉపయోగపడగలదన్నది ప్రభుత్వ
ఉద్దే శం. ఈ మౌలిక సదుపాయాల విస్తరణ వల్ల 2026లో హైదరాబాద్ జీడీపీ 7% నుంచి 8% వరకు పెరిగే అవకాశమున్నదని అంచనా. నగరానికి నిరంతర కనెక్టివిటీ వుండటం వల్లనే, ఫా ర్చ్యూన్ 500 కంపెనీలు, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు (జీసీసీలు) హైదరాబాద్‌ను తమ పెట్టుబడు లకు ఎంచుకున్నాయి. ఇప్పటికే నగరంలో 355 జీసీసీలు పనిచేస్తుండటం గమనార్హం. నీరు, రోడ్డు ప్రాజెక్టుల ఆధునికీకరణ వల్ల, ఫార్మా సిటీ, ఐటీ కారిడార్ల నిర్వహణ వ్యయం గణనీయంగా తగ్గనుంది. ఆవిధంగా రాష్ట్రం గ్లోబల్ తయారీ హబ్‌గా రూపొందడానికి మార్గం సుగమమవుతుంది.

మెట్రో ఫేజ్-2 కారిడార్ల పనులు ప్రారంభానికి ముందే, ఈ ప్రాంతంలో ఆస్తుల విలువ 10% నుంచి 25% వరకు పెరగనున్నాయి. మెట్రోను ఫ్యూచర్‌సిటీ, ఎయిర్‌పోర్టుల వరకు విస్తరించ డం వల్ల నగర అభివృద్ధి శంషాబాద్, మహేశ్వరం ప్రాంతాలకు విస్తరించగలదు. ఫలితంగా ప్ర స్తుతం నగరంపై పడుతున్న ఒత్తిడినుంచి ఉపశమనం లభించగలదు. అంతేకాదు మెట్రో విస్తరణ వల్ల రెసిడెన్షిల్ కాంప్లెక్స్‌ల కోసం 2026లో పదిశాతం డిమాండ్ పెరుగుతుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. అంతేకాదు 5లక్షలమంది ప్రజలు ఇక మెట్రో ప్రయాణం చేయడం వల్ల, నగరంలో ట్రాఫిక్ రద్దీ తగ్గడమే కాకుండా, వాతావరణంలోకి విడుదలయ్యే కర్బన ఉద్గారాల పరి మాణం కూడా గణనీయంగా తగ్గుముఖంపడుతుంది. ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు పాతబస్తీలో మెట్రో విస్తరణ కొనసాగించనుంది. నిజానికి ఈ విస్తరణకోసం 2025లోనే ప్ర త్యేక ఇంజినీరింగ్ నైపుణ్యతో ఈ ప్రాంతంలోని 103 వారసత్వ, మతపరమైన కట్టడాలకు ఎటువంటి నష్టం వాటిల్లని రీతిలో డిజైన్ తయారుచేశారు. ఫ్యూచర్ సిటీకి 40 కిలోమీటర్ల మేర విస్తరించే మెట్రో రైల్వే లైన్ నిర్మాణాన్ని 18 కిలోమీటర్ల మేర రోడ్డుపై చేపట్టనున్నారు. 300 అడుగల గ్రీన్ ఫీల్డ్ రోడ్డుకు పక్కనే దీని నిర్మాణం కొనసాగడం విశేషం. ఫ్యూచర్ సిటీనే, ముచ్చర్ల ఏఐ సిటీ అని కూడా వ్యవహరిస్తున్నారు. మొత్తం 30వేల ఎకరాల్లో పూర్తిగా కర్బన ఉద్గార రహితం గా దీన్ని నిర్మించనున్నారు. మెట్రో విస్తరణ వల్ల వేలాది మందికి ప్రత్యక్ష ఉద్యోగాల కల్పనతో పాటు మరో 5.6లక్షల మందికి పరోక్ష ఉపాధి లభిస్తుంది. మెట్రో ఫేజ్‌2 నిర్మాణాన్ని దశలవారీ గా 2028 -30 మధ్యకాలం నాటికి పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ముఖ్యంగా పాతబస్తీకి విస్తరణ 2028 -29 నాటికి, ఎయిర్‌పోర్ట్ కారిడార్‌ను 2029 -30 నాటికి, రాయ్‌దుర్గ్ -కోకా పేట/ మియాపూర్‌పటాన్‌చెరు మార్గాలను 2030 నాటికి, ఫ్యూచర్ సిటీ లింక్‌ను 2030 త ర్వాత కాలంలో పూర్తిచేయాలన్నది లక్ష్యం. ప్రభుత్వం తలపెట్టిన ఫ్యూచర్‌సిటీని పూర్తిగా కర్బన ఉద్గారాలు లేని స్వచ్ఛమైన రీతిలో అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఆవిధంగా దేశం లోనే మొట్టమొదటి గ్రీన్‌సిటీ ఏ ర్పాటు చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికే దక్కేలా అడుగులుముందుకేస్తున్నది. ముఖ్యంగా ఇక్కడ 3600ల కనెక్టివి టీ సదుపాయం కల్పించనున్నది.

ప్రభుత్వం చేపట్టే గోదావరి తాగునీటి ప్రాజెక్టు ఫేజ్ 2,3 కింద మల్లన్నసాగర్ నుంచి ఉస్మాన్‌సాగర్, హిమయత్‌సాగర్‌లకు నీటిని ఎత్తిపోస్తుంది. ఈ ప్రాజెక్టు వ్యయం రూ.7వేల కోట్లు. దీని వల్ల జంటనగరాలకు, ఫ్యూచర్ సిటీకి 24/7 గంటలు తాగునీటి సరఫరా సాధ్యం కాగలదు. రూ.8వేల కోట్ల వ్యయంతో 140 కిలోమీటర్ల మేర రింగ్ మెయిన్ పైప్‌లైన్ నిర్మాణాన్ని ఔటర్ రింగ్ రోడ్డు చుట్టూ చేపట్టనున్నారు. కృష్ణా, గోదావరి, మంజీర నదుల నీటి సరఫరాను ఇంటర్ కనెక్ట్ చేయడం వల్ల అత్యవసర పరిస్థితుల్లో నీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బంది ఏర్పడదు. అంతేకా దు ఫ్యూచర్ సిటీలో స్పాంజ్ పార్క్‌ల నిర్మాణం చేపట్టడం ద్వారా వర్షపు నీటిని సహజంగా భూ మిలో ఇంకిపోయేలా చేస్తున్నారు. దీనివల్ల నీటి నిలిచి వుండటం వంటి సమస్యలు ఉత్పన్నం కావు. రోడ్లు, నీటి సదుపాయాలను భవిష్యత్తులో నిర్మించబోయే ఏఐ సిటీకి అనుగుణంగా ప్రభు త్వం ఏర్పాటు చేయనుంది. ఇక ఫ్యూచర్ సిటీకి సమీపంలో వుండే కొండాపూర్, మహేశ్వరం, తుక్కుగూడ, షాద్‌నగర్ ప్రాంతాలు గ్రోత్ హాట్‌స్పాట్‌లుగా అభివృద్ధి చెందనున్నాయి. ఈ అభివృద్ధి వల్ల రీజినల్ రింగ్‌రోడ్డు ప్రాంతంలో రాబోయే ఐదేళ్ల కాలంలో మౌలిక సదుపాయాల కల్పన బాగా విస్తరిస్తుంది కనుక భూముల విలువలు కూడా బాగా పెరుగుతాయని అంచనా. అంతేకాదు ఫ్యూచర్ సిటీ ప్రణాళిక కారణంగా 2026 మధ్య నాటికి 25వేల ఉద్యోగాల సృష్టి జరుగు తుందని కూడా ప్రభుత్వం అంచనా వేస్తోంది. ముఖ్యంగా ఎలక్ట్రానిక్, తయారీ రంగాల్లో ఉద్యో గావకాశాలు పెరగనున్నాయి. ముంబయి హైవే (సదాశివపేట/జహీరాబాద్), శ్రీశైలం హైవే (ఫ్యూచర్ సిటీ) బెల్ట్‌లను దీర్ఘకాలంలో గ్రోత్ కారిడార్లుగా అభివృద్ధి పరచనున్నారు.








# నేటిధాత్రి ®

తెలుగు వార్త పత్రిక

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

శుక్రవారం 27-02-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 283 రూ॥ 6.00






## తెలంగాణలో 45 మంది ఐఏఎస్‌ల బదిలీ

హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణలో భారీ స్థాయిలో ఐఏఎస్‌లు బదిలీ అయ్యారు. పరిపాలనా అవసరాల దృష్ట్యా

12 లో





## ప్రధాని నరేంద్రమోడీ అరుదైన రికార్డు

### ఇన్‌స్టాలో వంద మిలియన్లు దాటిన ఫాలోవర్లు

12 లో

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
భారత ప్రధాని నరేంద్ర మోదీ మరో అరుదైన

# ప్రభుత్వ పాఠశాలలే భవిష్యత్తు

- ఎలక్ట్రిక్ బస్సులు, ఏఐ పర్యవేక్షణతో విద్యా సంస్కరణలు
- అధిక ఫీజులు వసూలు చేస్తే స్కూల్ అనుమతి రద్దు
- ప్రతి నియోజకవర్గంలో మోడల్ స్కూల్స్ –ప్రభుత్వ భారీ ప్రణాళిక
- విద్యార్థుల భద్రత, పోషణపై ప్రత్యేక దృష్టి





## ప్రభుత్వ స్కూల్స్‌కు ప్రైవేట్ స్థాయి సదుపాయాలు : సీఎం ఆదేశాలు

## బ్రేక్‌ఫాస్ట్‌లో పాలు తప్పనిసరి... ఫీజుల దోపిడీకి చెక్

హైదరాబాద్, నేటిధాత్రి:
రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఐసీసీసీ లో విద్యాశాఖపై ఉన్నతస్థాయి సమీక్ష జరిగింది. సమావేశానికి సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు కే. కేశవరావు, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళీ, ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణా రెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, కళాశాల విద్యాశాఖ కమిషనర్ దేవసేన, ఉస్మానియా యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కుమార్, డా. బి.ఆర్. అంబేద్కర్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి పాల్గొన్నారు. సమీక్షలో సీఎం మాట్లాడుతూ కోర్ అర్బన్ రీజియన్‌లో ప్రభుత్వ పాఠశాలలకు ఆధునిక మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణంలో ఎలాంటి రాజీ ఉండకూడదన్నారు. భారతీయ విద్యా భవన్, జూబ్లీ హిల్స్ పబ్లిక్ స్కూల్ స్థాయి సదుపాయాలు ప్రభుత్వ పాఠశాలల్లో ఉండాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్‌ను పకడ్బందీగా

### ప్రజాభిప్రాయం తీసుకుని ఫీజు నియంత్రణ విధానం వెబ్‌సైట్‌లో ఉంచాలి : సీఎం రేవంత్‌రెడ్డి

అమలు చేయాలని, అందులో పాలు తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు. పాలను విజయా డైరీ నుంచి సేకరించాలని తెలిపారు. మధ్యాహ్న భోజనం నాణ్యత కోసం ఏఐ టెక్నాలజీవినియోగించాలన్నారు.
కోర్ అర్బన్ రీజియన్ మినహా ప్రతి నియోజకవర్గంలో పైలట్ ప్రాజెక్ట్ కింద ఒక్కో మండలంలో పూర్తి సదుపాయాలతో స్కూల్ ఏర్పాటు చేయాలని, విద్యార్థుల రవాణా కోసం ఎలక్ట్రిక్ బస్సులపై అధ్యయనం చేయాలని ఆదేశించారు. ప్రైవేట్ పాఠశాలలు నిబంధనలకు మించి ఫీజులు వసూలు చేస్తే అనుమతి రద్దుతో పాటు వసూలు చేసిన మొత్తాన్ని తిరిగి రికవరీ చేసేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఫీజు నియంత్రణకు సంబంధించిన సిఫార్సులను ప్రజాభిప్రాయం కోసం వెబ్‌సైట్‌లో ఉంచాలని అధికారులను ఆదేశించారు.



## మమతా బెనర్జీ కళ్లు తెరవాలి!

- మమతా బెనర్జీ వవకు సుప్రీం గట్టి సూచనలు
- ఓటర్ల జాబితా సవరణకు అడ్డంకులు వద్దు
- నిజమైన ఓటరుకే హక్కు.. రాజకీయాలకు కాదు
- ఆరోపణలకంటే ఆధారాలతో పోరాటం చేయాలి
- ప్రజాస్వామ్యాన్ని కాపాడేది పారదర్శక ప్రక్రియే
- ఎన్నికల వ్యవస్థపై అనుమానాలు పెంచొద్దు
- రాహుల్ ప్రచారం పై రాజకీయ చర్చ
- సవరణపై కోర్టు ఆదేశాలు... పార్టీలకు కనువిప్పు

12 లో

నేటిధాత్రి డెస్క్:
బెంగాల్లో సర్ ప్రక్రియపై అభ్యంతరాలు వ్యక్తం కావడంతో అక్కడ జ్యుడిషియల్ అధికారుల

## విహెచ్, జెట్టిలకు రాజ్యసభ ఇవ్వాలి


- ఆ ఇద్దరి సభ్యతంవాలపై ఆలోచన చేయాలని
- ఖర్గేను కలిసి కోరిన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి





న్యూఢిల్లీ, నేటిధాత్రి:
తెలంగాణలో ఖాళీ అవుతున్న రెండు రాజ్యసభ స్థానాల్లో కాంగ్రెస్ సీనియర్ నేత వి. హనుమంతరావు, జెట్టి కుసుమ కుమార్‌లకి ఇవ్వాలని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. ఈ మేరకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి గురువారం ఢిల్లీలో కలిశారు. ఖర్గేతో ఆయన పలు కీలక అంశాలపై చర్చించారు. తెలంగాణలో ఖాళీ కానున్న రెండు రాజ్యసభ స్థానాలపై సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్, ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌తో కూడా ఈ విషయంపై మాట్లాడానని, వి. హనుమంతరావు, జెట్టి కుసుమ కుమార్‌లకి రాజ్యసభ ఇవ్వాలని కోరానని అన్నారు. ఇదే విషయంపై రాహుల్ గాంధీని, మల్లికార్జున్ ఖర్గేని కలవడానికి ఢిల్లీకి వచ్చానని తెలిపారు. రాహుల్ గాంధీ ముందస్తు షెడ్యూల్ కారణంగా ఆయన బిజీగా ఉన్నారని చెప్పుకొచ్చారు. వి. హనుమంతరావు. జెట్టి కుసుమ కుమార్‌లకు రాజ్యసభ అవకాశాలపై ఆలోచన చేయాలని కోరానని తెలిపారు. జెట్టి కుసుమ కుమార్.. యూత్ కాంగ్రెస్ లీడర్‌గా, స్టూడెంట్ లీడర్‌గా.. కమ్మ సామాజిక వర్గం నుంచి ఉన్నారని ప్రస్తావించారు. జెట్టి కుసుమ కుమార్ ఫ్యామిలీ ఫ్రీడమ్ ఫైటెర్స్ అని, వాళ్ల కుటుంబం నుంచి అంతా కాంగ్రెస్‌లోనే ఉన్నారని గుర్తుచేశారు. హనుమంతరావు తెలంగాణలో అనేక మంది ముఖ్యమంత్రులతో పని చేశారని వెల్లడించారు. మూడుసార్లు రాజ్యసభ ఎంపీగా పని చేశారని చెప్పుకొచ్చారు. ఆయనకు రాజీవ్ గాంధీ , సోనియాగాంధీ అవకాశాలు ఇచ్చారని తెలిపారు. వి.హనుమంతరావు చురుకైన వ్యక్తి అని, ఆయనకు మరోసారి రాజ్యసభకు అవకాశం ఇవ్వాలని ఖర్గేను కోరానని అన్నారు. కమిటీలో చర్చిస్తామని ఖర్గే హామీ ఇచ్చారని తెలిపారు. రాహుల్ గాంధీ నిర్ణయం మేరకు ముందుకు వెళ్తామని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

# నదుల అనుసంధానమే శ్రీరామరక్ష



- వంశధార నుంచి పెన్నా వరకూ నదులను అనుసంధానించాలి
- పోలవరం – నల్లమల సాగర్ లింకు ప్రాజెక్టుతో మేలు
- కాళేశ్వరం కట్టినా మేం అభ్యంతరం చెప్పలేదు
- గోదవరిలో వృధా జలాలు వినియోగంలోకి తెస్తాం
- నదుల అనుసంధానంతో తెలుగుతల్లికి జలహారతి పడతా
- తాగు,సాగునీటి సరఫరా లక్ష్యంగా ప్రాజెక్టుల నిర్మాణం
- సాగునీటి రంగంపై శాసనసభలో సీఎం చంద్రబాబు

అమరావతి, నేటిధాత్రి:
పోలవరం – నల్లమల సాగర్ లింకు ప్రాజెక్టు వల్ల ఎవరికీ నష్టం లేదని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు మరోమారు స్పష్టం చేశారు. గోదావరి నుంచి సముద్రంలోకి వెళ్లే వృథాగా వరద జలాలను.. ఆయా ప్రాజెక్ట్‌లకు తరలిస్తామని పేర్కొన్నారు. గోదావరిపై ఎగువన తెలంగాణ రాష్ట్రం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిందని, దీనికి తాము అభ్యంతరం చెప్పలేదని ప్రస్తావించారు. రెండు తెలుగు రాష్ట్రాలకూ దీని వల్ల లాభం కలుగుతుందని ఉద్ఘాటించారు. పోలవరం – నల్లమల సాగర్ లింకు ప్రాజెక్టుకి పొరుగు రాష్ట్రం అభ్యంతరం చెప్పాల్సిన అవసరం లేదని చెప్పుకొచ్చారు. ప్రకృతిని ఆరాధించడం.. నీటిని పూజించే సంప్రదాయం మనదని సీఎం చంద్రబాబు

04 లో

## దోషులపై చర్యలు తీసుకోకుంటే హైదరాబాద్ దిగ్బంధం చేస్తాం



నాగర్ కర్నూల్, నేటిధాత్రి:
కుమ్మెర మల్లన్న జాతరలో రెండు నెలల చిన్నారి మృతికి కారణమైన వారిని శిక్షించాలని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. గురువారం నాగర్ కర్నూల్ కేంద్రంలో కుమ్మెర బాధితుల పక్షాన చేపట్టిన దీక్ష శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 రోజులలో దోషులపై చర్యలు తీసుకోకుంటే హైదరాబాద్ ను దిగ్బంధం చేస్తామని , అవసరమైతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అభం శుభం తెలియని చిన్నారి మృతికి కారకులపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. నిందితులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 79 సంవత్సరాలు అవుతున్న బడుగు బలహీన వర్గాల ప్రజల పట్ల కొనసాగుతున్న వివక్ష, దాడులు, దౌర్జన్యాలు, ఆలయాల్లో ప్రవేశంపై ఆంక్షలు కొనసాగడం బాధాకరమని అన్నారు. దేవుడిని దర్శించుకునే అర్హత బలహీన వర్గాలకు లేదా ? అని ప్రశ్నించారు. కుమ్మెర దోషులను రక్షించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.





### ఖమ్మం జిల్లా వెలుగుమట్ల బాధితులకు రామన్న భరోసా

- కాంగ్రెస్ ప్రభుత్వం తప్పు చెయ్యకపోతే ఖమ్మం ముగ్గురు మంత్రులు వెలుగుమట్లకు ఎందుకు రావడం లేదు?
- ఏ తప్పు జరగక పోతే ఆర్డీవోని ఎందుకు ట్రాన్స్‌ఫర్ చేశారు?
- ఒకడిని బలి పశువు చేసి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నది కాంగ్రెస్ సర్కార్.

# ఖమ్మం జిల్లా వెలుగుమట్ల బాధితులకు బీఆర్ఎస్ భరోసా



- ఖమ్మం భూదాన్ భూములపై కూల్చివేతల వివాదం ముదురుతోంది
- బాధితులకు అండగా బీఆర్ఎస్ – అసెంబ్లీలో లేవనెత్తుతాం
- అధికారంలోకి రాగానే ఇళ్లు కట్టిస్తాం: కేటీఆర్ హామీ
- కోర్టు పోరాటానికి బీఆర్ఎస్ సిద్ధం : : కేటీఆర్





## తెలంగాణలో దుర్మార్గమైన ప్రభుత్వం రాజ్యమేలుతోంది

ఖమ్మం జిల్లా, నేటిధాత్రి:
తెలంగాణలో దుర్మార్గమైన ప్రభుత్వం రాజ్యమేలుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖమ్మం వెలుగుమట్ల భూదాన్ భూముల్లో తొలగించిన ఆక్రమణలను కేటీఆర్ పరిశీలించారు. బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. వచ్చే నెల16వ తేదీ నుంచి అసెంబ్లీ ప్రారంభమవుతుందని ఖమ్మం ప్రజల సమస్యను అసెంబ్లీలో ప్రస్తావిస్తామని అన్నారు. మీ అందరికీ న్యాయం జరిగేవరకూ మీ పక్షాన ప్రభుత్వంపై పోరాడతామని చెప్పుకొచ్చారు.

### ఇళ్లు కట్టిస్తాం..

తాము అధికారంలోకి రాగానే మీ అందరికీ ఇదే స్థలంలో ఇళ్లస్థలాలు ఇచ్చి ఇళ్లు కట్టిస్తామని మాజీమంత్రి కేటీఆర్ భరోసా కల్పించారు. అందరూ ధైర్యంగా ఉండాలని అంటూ బాధితులకు కేటీఆర్ మాటిచ్చారు. హైదరాబాద్ నుంచి ఖమ్మం వరకు ఎక్కడ చూసినా కూల్చివేతలేనని ఆరోపించారు. ఖమ్మంలో కూల్చివేసిన కాలనీ చూశానని..

ముగ్గురు మంత్రులకు 60 ఎకరాల మీద కన్నుబడిందని ఆక్షేపించారు. ముగ్గురు మంత్రులు కలిసికట్టుగా ఈ దుర్మార్గం చేశారని విమర్శించారు.

### అన్యాయం చేయలేదు..

కేసీఆర్ ప్రభుత్వంలో ఎవరికీ తాము అన్యాయం చేయలేదని మాజీమంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. అందరూ ధైర్యంగా ఉండాలని.. మీ అందరికీ అదే ప్రాంతంలో అక్కడే ఇళ్ల స్థలాలు ఇల్లు ఇస్తామని మాటిచ్చారు. ఇక్కడి వారందరికీ అండగా నిలబడాలని తాను వచ్చానని చెప్పుకొచ్చారు. ఇళ్ల కూల్చివేతపై కోర్టుకి కూడా వెళ్దామని.. మీకెవరికీ ఒక రూపాయి ఖర్చు లేకుండా మీ తరఫున తమ లీగల్ టీం పోరాడుతుందని మాజీమంత్రి కేటీఆర్ పేర్కొన్నారు.



నేటిధాత్రి ®

తెలుగు వార్త పత్రిక



శుక్రవారం 27-02-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 283 రూ॥ 6.00














చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


# ప్రజా వ్యతిరేకత ఏది..

# బీఆర్ఎస్ గెలుపేది?

నేటిధాత్రి exclusive


- ప్రతి సారి ఎన్నికలు ఎన్నికలు అంటారు ఏం సాధిస్తున్నారు?
- అధికార పార్టీని రెచ్చగొట్టి బోల్తా పడుతున్నారు?
- పంచాయతీ ఎన్నికలు పెట్టడానికే ప్రభుత్వం ముందు వెనుక ఆలోచించింది?
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో అదే చేశారు?
- గెలిచేది మేమే అంటూ పగటి కలలు కన్నారు?
- అరునెలల పాటు హడావుడి చేశారు?
- ఏం జరిగింది.. ఎన్నికకు పదిహేను రోజుల్లో వాతావరణం మారిపోయింది?
- సీఎం. రేవంత్ రెడ్డి వేసిన స్కెచ్ ఆరు నెలల బీఆర్ఎస్ కష్టం గంగలో కలిసింది?
- అయినా సమీక్ష చేసుకోలేదు.. తప్పులు సరిదిద్దుకోలేదు?
- పంచాయతీ ఎన్నికలు మాకే విజయం అని సంకలు గుద్దుకున్నారు?
- మళ్ళీ బొక్క బోర్లా పడ్డారు.. మున్సిపల్ ఎన్నికల్లో నిండా మునిగిపోయారు?
- ఇప్పటికైనా మేలుకోండి... వ్యూహాత్మకంగా అడుగులేయండి?
- ఎన్నికలను కాదు.. ప్రజలను నమ్ముకోండి?
- ఎన్నికలతో బలపడేందుకు ఇది ఉద్యమ కాలం కాదు?
- రాజకీయ కాలం.. రాజకీయమే చేయాలి?
- ఇంకా ఉద్యమం కాలం గురించే చెప్పుకుంటే చాలదు?
- ప్రభుత్వం మీద యుద్ధం చేయకుంటే బీఆర్ఎస్ ను నమ్మరు?
- మున్సిపల్ ఎన్నికలతోనైనా కళ్ళు తెరవండి?
- కాంగ్రెస్ ను ఒంటి చేత్తో గెలిపిస్తున్న సీఎం రేవంత్ రాజకీయం గమనించండి?
- సమిష్టి రాజకీయ విజయం ఎలా వుంటుందో నేర్చుకోండి?
- అందరికీ సమాన అవకాశాలు కల్పించండి?
- ప్రతి దగ్గర మేమే ఉండాలనుకోవద్దు?
- జిల్లా రాజకీయాలలో నేతలకు స్వేచ్ఛ నివ్వండి?
- నాయకుల మధ్య సమన్వయం జరిగేలా చూడండి?
- ఆరు గ్యారెంటీ ల మీద పోరాటం చేయండి?
- ప్రజలు సీఎం. రేవంత్ పాలనలో అసంతృప్తి గా లేరు?
- జనం లో వ్యతిరేకత ఉంటే కాంగ్రెస్‌కు ఇన్ని విజయాలు దక్కవు?

**హైదరాబాద్, నేటిధాత్రి:**

మున్సిపల్ ఎన్నికలు ముగిశాయి. రాజకీయ పార్టీలు ఏం నేర్చుకున్నాయి. మున్సిపల్ ఎన్నికలు ఏం పాఠాలు నేర్పాయి. పాలకపక్షం ఏం నేర్చుకున్నది. ప్రతిపక్షం ఏం తెలుసుకున్నది. ఒక్క మాటలో చెప్పాలంటే మున్సిపల్ ఎన్నికల్లో ప్రభుత్వం మీద ప్రజా వ్యతిరేకత ప్రతిపక్ష బిఆర్ఎస్ ఊహించిన లేదన్నది మాత్రం తేలిపోయింది. పైగా ప్రతిపక్షం మాట ప్రజా క్షేత్రంలో చెల్లలేదన్నది రుజువైంది. బిఆర్ఎస్ ఒప్పుకున్నా, ఒప్పుకోకపోయినా కాంగ్రెస్ పార్టీ మీదనే జనంలో నమ్మకం కనిపించింది. ప్రతిపక్షాల మీద నమ్మకం సన్నగిల్లింది అని చెప్పడంలో సందేహం లేదు. ఈ గెలుపు ఏం చూచిస్తోంది అనేది బిఆర్ఎస్ తెలుసుకోవాలి. ప్రజా ప్రభుత్వం మీద మరింత నమ్మకం ఎందుకు మరింత పెరిగింది అనేది తెలుసుకునే ప్రయత్నం చేయాలి. అధికారంలో వుండడం వల్లనే కాంగ్రెస్ గెలిచిందనే సొల్లు మాటలు బిఆర్ఎస్ మర్చిపోవాలి. బిఆర్ఎస్ ఇంత ప్రచారం చేసినా సిఎం. రేవంత్‌రెడ్డి నాయకత్వం మీద ఎందుకంత విశ్వాసం పెరిగిందనేది కూడా అధ్యయనం చేయాలి. సిఎం. రేవంత్ రెడ్డి వేస్తున్న వ్యూహాల ముందు బిఆర్ఎస్ తేలిపోతోందా? అందుకే ప్రజా తీర్పులు కాంగ్రెస్‌కు అనుకూలంగా మారుతున్నాయా? లాటరీలు కూడా జనగాం, తొర్రూర్‌లలో కాంగ్రెస్‌ను విజయం వరించడం బిఆర్ఎస్‌కు దెబ్బ మీద దెబ్బ పడడమే అయ్యింది. గాయిగాయి చేసిన బిఆర్ఎస్ ఆశలపై కాలం నీళ్లు చల్లినట్లైంది. బిఆర్ఎస్ నాయకులు మీడియా పులులే అని మరోసారి రుజువైంది. ఎవరు నమ్మినా, నమ్మకపోయినా సిఎం. రేవంత్‌రెడ్డి రాజకీయ వ్యూహాలు సక్సెస్ అయ్యాయి. బిఆర్ఎస్ ఊహించుకున్నంతగా పభుత్వం మీద తీవ్ర వ్యతిరేకత మాత్రం లేదని రుజువైంది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మీద ప్రజలకు మరింం నమ్మకం బలపడింది. ప్రతిపక్షాల మీద ప్రజలకు నమ్మకం సన్నగిల్లింది. ప్రజా ప్రభుత్వం మీద మరింత నమ్మకం పెరిగింది చెప్పడానికి ఈ ఎన్నికలు నిదర్శనయ్యాయి. మరో రకంగా సిఎం. రేవంత్‌రెడ్డి నాయకత్వం మీద విశ్వాసం మున్సిపల్ ఎన్నికల తీర్పులో కనబడింది. సాదారణ సమయాల్లో ఎలా వున్నా, ఎన్నికల వేళ కాంగ్రెస్‌లో వున్న ఐక్యత బాగానే పనిచేసిందనేది కూడా తేలిపోయింది. కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల్లో ప్రతిష్టాత్మకంగా మారిన వ్యూహం బాగానే నెరవేరింది. పంచాయితీ, మున్సిపల్ ఎన్నికల్లో ప్రజాతీర్పులే కాదు, కాలం కూడా కాంగ్రెస్‌కు కలిసొచ్చిందనేది రుజువైంది. జనగాం, తొర్రూర్‌లలో కాంగ్రెస్‌ను లాటరీ విజయం వరించింది. సమానమైన ఓట్లు వచ్చినా లాటరీ గాయిగాయి చేసిన బిఆర్ఎస్ ఆశలపై కాలం నీళ్లు చల్లింది. బిఆర్ఎస్, బిజేపి ప్రజా పోరాటాలు లేకుండా చెబుతున్న ఫాల్తు ముచ్చట్లు జనం నమ్మరని తేలిపోయింది. బిఆర్ఎస్, బిజేపిలు కేవలం రాజకీయాలు మాత్రమే చేస్తూ, జనాన్ని నమ్మించి మోసం చేస్తున్నారని మరోసారి తేలింది. ప్రతిపక్ష బిఆర్ఎస్, బిజేపిలు మీడియా పులులు కాగితాలకు పరిమితమని మరోసారి రుజువైంది. సిఎం. రేవంత్‌రెడ్డి రాజకీయ వ్యూహాలు అధ్భుతమైన విజయాలు సాదించాయి. పభుత్వం మీద ఎక్కడా తీవ్ర వ్యతిరేకత మాత్రం లేదని రుజువైంది. రెండేళ్లపాలనైన ఎంతో కొంత అసంతృప్తి వున్నా, అది వ్యతిరేకత దాకా దారి తీయలేదు. నిజంగా ప్రభుత్వం మీద వ్యతిరేకత వుంటే ఖమ్మం జిల్లాలో కూడా అది కనిపించాలి. అక్కడ ఎక్కడా వ్యతిరేకత కనిపించిన దాఖలాలు లేవు. అలాగే నల్లగొండ జిల్లా, మహబూబ్ నగర్ జిల్లాలోనూ ప్రభుత్వానికి ప్రజల మద్దతు స్పష్టంగా కనిపించింది. ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఒక రకంగా కాంగ్రెస్ స్వీప్ చేసినట్టే అని చెప్పుకోవాలి. ఇలా మూడు ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ ప్రభంజనం కనిపించింది. ఈ మూడు జిల్లాల్లో జనం ఎందుకు ఎక్కువగా కాంగ్రెస్ పార్టీ వైపు నిలిచారన్నదానిపై కూడా అద్యయనం చేయాల్సి వుంటుంది. మిగతా జిల్లాల కన్నా, ఈ మూడు జిల్లాలకు ప్రభుత్వ నిదుల వరద పారిస్తోందా? అభివృద్ధి మీద ఎక్కువ దృష్టిపెడుతుందా? అనేది కూడా తెలియాలి. ఎందుకంటే గతంలో సిద్దిపేట, సిరిసిల్ల, గజ్వేల్ నియోజకవర్గాలకేనా నిదులు అంటూ కాంగ్రెస్ పదే పదే ఆరోపణలు చేస్తూ వచ్చేది. అలాగే ఇక్కడ కూడా బలమైన మంత్రులున్నారు. ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులున్నారు. అందులో ఒకరు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వున్నారు. తెలంగాణలో పవర్ ఫుల్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వున్నారు. రాజకీయంగా, పాలనా పరంగా అనుభవం వున్న మరో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వున్నారు. ఈ ముగ్గురి రాజకీయం ముందు బిఆర్ఎస్ మరోసారి చతికిలపడింది. కోలుకోలేని దెబ్బ తిన్నది. ఇక నల్లగొండ విషయానికి వస్తే ఇక్కడ బలమైన నాయకత్వం పనిచేసిందనే చెప్పాలి. రాజకీయంగా, పాలనాపరంగా అపరామైన అనుభవం వున్న సీనియర్ నాయకుడు జానారెడ్డితోపాటు, ఆయన వారసులు, ఇద్దరూ ప్రజా ప్రతినిదులుగా వున్నారు. వారికి తోడు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వున్నారు. సీనియర్ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి వున్నారు. ఆయన సోదరుడు కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి వున్నారు. గత ఎన్నికల్లో ఒక్క సీటు అన్ని నియోజకవర్గాలలోనూ కాంగ్రెస్‌పార్టీ జెండా ఎగిరింది. సర్పంచ్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ఎక్కువ సర్పంచ్‌లు గెలిచింది. ఆ పరంపర మున్సిపల్ ఎన్నికల్లోనూ కనిపించింది. ఇక్కడ వార్ వన్ సైడ్ జరిగింది. ఇక సిఎం. రేవంత్ రెడ్డి సొంత జిల్లా ఉమ్మడి పాలమూరు మరో సారి కాంగ్రెస్ జయకేతనం ఎగురువేసింది. పాలమూరు గడ్డ కాంగ్రెస్ అడ్డా అని నిరూపించినట్లైంది. సిఎం. రేవంత్‌రెడ్డి సొంత ఇలాఖా కొడంగల్‌లో బిఆర్ఎస్‌కు చోటు లేకుండాపోయింది. మొత్తం సీట్లు కాంగ్రెస్ కైవసం చేసుకున్నది. పాలమూరు ఉమ్మడి జిల్లా నుంచి సిఎం.తో పాటు మరో ఇద్దరు మంత్రులున్నారు. వారు కూడా తమ సత్తాను చాటుకున్నారు. సీనియర్ మంత్రి జూపల్లి కృష్ణారావు, మరో మంత్రి వాకిటి శ్రీహరిలు కూడా బాగా కష్టపడ్డారనేది విషయం తేట తెల్లమైంది. మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ జెండా రెపరెపలాడింది. అయితే ఈ విజయాన్ని సిఎం. రేవంత్‌రెడ్డి పాలనకు అంకితమివ్వొచ్చని చెప్పొచ్చు. ఆయన అన్ని ఎన్నికలను ప్రతిష్టాత్మకంగానే తీసుకుంటున్నారు. సర్పంచ్ ఎన్నికలే కదా? అని ఊరుకోలేదు. ఏది ఏమైనా గెలుపు ముఖ్యం. గెలిచి తీరుడు చాలా ముఖ్యం. అందుకే మున్సిపల్ ఎన్నికల్లోనూ సిఎం. రేవంత్ రెడ్డి సభలు నిర్వహించారు. ప్రజలను ఒప్పించారు. తనపై నమ్మకం వుంచాలని కోరారు. ప్రజలు కూడా అలాగే తీర్పునిచ్చారు. ప్రభుత్వం మీద ప్రజలకు నమ్మకం సన్నగిల్లలేదని కాంగ్రెస్‌ను గెలిపించారు. ఈ గెలుపు కాంగ్రెస్‌కు మరింత ఊపునిచ్చిందని చెప్పడంలో సందేహం లేదు. తెలంగాణలో కాంగ్రెస్‌పై వ్యతిరేకత లేదని చెప్పడానికి ఈ మున్సిపల్ ఎన్నికలే నిదర్శనం. అదే సమయంలో కాంగ్రెస్‌ను బిఆర్ఎస్ కూడా బలంగానే డీ కొట్టిందనే చెప్పాలి. బిఆర్ఎస్‌కు ఊహించని సీట్లే వచ్చాయి. నిజానికి ఓ ఐదారు మున్సిపల్ చైర్మన్లు వస్తాయని మాత్రమే అనుకున్నారు. కాంగ్రెస్‌కు 80శాతానికి పైగా కౌన్సిలర్లు, కార్పోరేటర్లు గెలుస్తారని అంచానా వేశారు. కాని బిఆర్ఎస్ బలంగానే కాంగ్రెస్‌తో కొట్లాడిందనే చెప్పాలి. అయినా ఇంకా ఎక్కడో బిఆర్ఎస్ వెనుకబడింది. ముఖ్యంగా నల్లగొండ, ఖమ్మం, ఉమ్మడి పాలమూరు జిల్లాలో పెద్దగా ప్రచారం కూడా సాగించినట్లు లేదు. ఎంత సేపు హరీష్‌రావు సిద్దిపేట, మెదక్ జిల్లాల మీదనే దృష్టిపెట్టారు. మిగతా జిల్లాల్లో ఇంత విరివిగా ప్రచారం సాగించలేదు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంటు కూడా అన్ని జిల్లాలను చుట్టి వచ్చినా, ఆయన ప్రభావం పూర్తిగా కనిపించలేదు. బిఆర్ఎస్ బలంగా వుండే ఉత్తర తెలంగాణలో బిఆర్ఎస్‌కు కొంత ఎదురుదెబ్బ తగిలింది. కరీంనగర్ జిల్లాలో బిఆర్ఎస్‌కు మంచి పట్టు వుంది. కరీంనగర్ కార్పోరేషన్‌ను నిలబెట్టుకోవాల్సిన చోట చతికిలపడింది. గతంలో వార్ వన్ సైడ్ అనేలా విజయాలు అందుకున్న బిఆర్ఎస్‌కు వరస ఓటములు వెంటాడుతున్నా, పార్లమెంటు ఎన్నికల తర్వాత కొంత కోలుకున్నట్లే కనిపిస్తోంది. పార్లమెంటు ఎన్నికల్లో మూడో స్ధానానికి పడిపోయిన, బిఆర్ఎస్ గత సర్పంచ్ ఎన్నికలు, ఈ మున్సిపల్ ఎన్నికల్లో రెండో స్ధానానికి చేరుకోవడం ఒక రకంగా ఊరటనిచ్చే అంశమే. అయినా ఈ బలం చాలదు. వచ్చే ఎన్నికలకు ఈ మాత్రం బలం అసలే సరిపోదు. కాకపోతే బిఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు మున్సిపల్ ఎన్నికలు కొంత మనో ధైర్యాన్నే కల్పించాయని చెప్పాలి.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

# నదుల అనుసంధానమే శ్రీరామరక్ష



- వంశధార నుంచి పెన్నా వరకూ నదులను అనుసంధానించాలి
- పోలవరం – నల్లమల సాగర్ లింకు ప్రాజెక్టుతో మేలు
- కాళేశ్వరం కట్టినా మేం అభ్యంతరం చెప్పలేదు
- గోదవరిలో వృధా జలాలు వినియోగంలోకి తెస్తాం
- నదుల అనుసంధానంతో తెలుగుతల్లికి జలహారతి పడతా
- తాగు,సాగునీటి సరఫరా లక్ష్యంగా ప్రాజెక్టుల నిర్మాణం
- సాగునీటి రంగంపై శాసనసభలో సీఎం చంద్రబాబు

అమరావతి, నేటిధాత్రి:
పోలవరం – నల్లమల సాగర్ లింకు ప్రాజెక్టు వల్ల ఎవరికీ నష్టం లేదని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు మరోమారు స్పష్టం చేశారు. గోదావరి నుంచి సముద్రంలోకి వెళ్లే వృథాగా వరద జలాలను.. ఆయా ప్రాజెక్ట్‌లకు తరలి స్తామని పేర్కొన్నారు.

గోదావరిపై ఎగువన తెలంగాణ రాష్ట్రం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిందని, దీనికి తాము అభ్యంతరం చెప్పలేదని ప్రస్తావించారు. రెండు తెలుగు రాష్ట్రాలకూ దీని వల్ల లాభం కలుగుతుందని ఉద్ఘాటించారు. పోలవరం – నల్లమల సాగర్ లింకు ప్రాజెక్టుకి పొరుగు రాష్ట్రం అభ్యంతరం చెప్పాల్సిన అవసరం లేదని చెప్పుకొచ్చారు. ప్రకృతిని ఆరాధించడం.. నీటిని పూజించే సంప్రదాయం మనదని సీఎం చంద్రబాబు అన్నారు. గోదావరికి అఖండ హారతి ఇచ్చామని, కృష్ణాకు పవిత్ర హారతి ఇచ్చామని గుర్తు చేస్తూ.. నదులను పూజించడం సంప్రదాయంగా పెట్టుకున్నామని తెలిపారు. సాగునీటి రంగంపై సీఎం చంద్రబాబు శాసనసభలో మాట్లాడారు. గంగా– కావేరి అనుసంధానం కావాలనేది నా ప్రగాఢ ఆకాంక్ష అని చెప్పారు. ఏ పనైనా చిన్న ఆలోచనతోనే మొదలవుతుంది. గంగా–కావేరి అనుసంధానం సాధ్యాసాధ్యాలపై ఆనాడే చర్చలు జరిగాయి. నదుల అనుసంధానం చేసి తెలుగుతల్లికి జలహారతి ఇచ్చే బాధ్యత మాది. నదుల అనుసంధానం వల్ల నీటి సమస్యలు తగ్గుతాయి. రాష్ట్రంలో కట్టిన ప్రాజెక్టులన్నీ ఎన్డీయే లేదా తెదేపా హయాంలోనే జరిగాయి. పట్టిసీమ నుంచి 100 టీఎంసీలు కృష్ణాకు తీసుకొచ్చాం. వెలిగొండ ప్రాజెక్టుకు నేనే శంకుస్థాపన చేశా... నేనే పూర్తి చేస్తున్నా. ధవళేశ్వరం వద్ద బ్యారేజీ నిర్మాణం వల్ల కాటన్ దొరను ఇప్పటికీ గుర్తుపెట్టుకుంటున్నారు. గోదావరి జిల్లాల్లో కాటన్ దొర విగ్రహాలు పెట్టి పూజిస్తున్నారని చంద్రబాబు అన్నారు. 2047 విజన్‌లో భాగంగా కూటమి ప్రభుత్వం ప్రధానంగా నీటి భద్రతపైనే దృష్టి సారించిందని సీఎం వ్యాఖ్యానించారు. గోదావరి, కృష్ణా పుష్కరాలను కూడా ఘనంగా నిర్వహించే బాధ్యత తమ ప్రభుత్వానికే దక్కిందని తెలిపారు. గోదావరికి అఖండ హారతి, కృష్ణా నదికి పవిత్ర హారతి ఇవ్వడం ద్వారా జలాలను అత్యంత విలువైన వనరుగా భావిస్తున్నామని పేర్కొన్నారు. గోదావరి నది నుంచి సగటున ఏడాదికి 3 వేల టీఎంసీల నీళ్లు సముద్రంలోకి వృథాగా పోతున్నాయని వివరించారు. వంశధార నుంచి పెన్నా వరకూ రాష్ట్రంలో నదులను అనుసంధానిస్తే సమస్యలు పరిష్కారమవుతాయని సీఎం చంద్రబాబు వెల్లడించారు. గంగా–కావేరీ అనుసంధానం జరగాలన్నది తన ప్రగాఢమైన ఆకాంక్ష అని చెప్పుకొచ్చారు. గంగా – కావేరి అనుసంధానం సాధ్యా సాధ్యాలపై ఆనాడే చర్చలు జరిగాయని ప్రస్తావించారు. నదుల అనుసంధానం చేసి, తెలుగు తల్లికి జలహారతి ఇచ్చేలా ప్రణాళికలు చేస్తున్నామని తెలిపారు. హంద్రీనీవా ద్వారా 738 కిలోమీటర్ల మేర కాలువలను విస్తరించి కుప్పంలో పరమ సముద్రం చెరువు వరకూ నీరిచ్చామని వివరించారు. మడకశిర వరకూ నీళ్లు తీసుకెళ్లి ఆ ప్రాంత దాహార్తిని తీర్చామన్నారు. ఎన్టీఆర్ హయాంలోనే రాయలసీమకు తెలుగు గంగ, గాలేరు నగరి, హంద్రీనీవా లాంటి ప్రాజెక్టులు చేపట్టినట్లు ప్రస్తావించారు. సాగునీటిపై 2014 నుంచి 2019లో రూ.68 వేల కోట్లు ఖర్చు చేశామని పేర్కొన్నారు. గడిచిన 20 నెలలుగా రూ.20 వేల కోట్ల వరకూ ఖర్చు చేయగలిగామని వివరించారు. పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకూ నీరిచ్చి, శ్రీశైలంలో నీటిని పొదుపు చేసి 100 టీఎంసీలను రాయలసీమకు తరలించామని వెల్లడించారు. అందుకే ఆ ప్రాంతం రతనాల సీమగా మారిందన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసి మార్కాపురంతో సహా వివిధ ప్రాంతాలకు న్యాయం చేస్తామని సీఎం చంద్రబాబు భరోసా కల్పించారు. ఆర్థిక ఇబ్బందులున్నా కూడా మార్కాపురం, ఒంగోలు జిల్లాలను సస్యశ్యామలం చేస్తామని సీఎం చంద్రబాబు మాటిచ్చారు. 30 ఏళ్ల ముందు ఆ ప్రాజెక్టు శంకుస్థాపన చేసి.. మొదటి దశను ఈ ఏడాది జూలైలోనే పూర్తి చేసి నీళ్లు ఇస్తామని చెప్పుకొచ్చారు. వెలిగొండ ప్రాజెక్టుకు రూ.2500 కోట్ల మేర ఇంకా ఖర్చు చేయాల్సి ఉందని వివరించారు. రూ.456 కోట్లతో ఫీడర్ కాలువ లైనింగ్ పనులకు శంకుస్థాపన చేశామని అన్నారు. ఈ క్రెడిట్ మొత్తం వైసీపీనే చోరీ చేస్తోందని ఆగ్రహించారు. వెలిగొండకు నీళ్లు రాకుండానే జగన్ రెడ్డి రిబ్బన్ కట్ చేశారని ఎద్దేవా చేశారు. కుప్పం లోనూ ట్యాంకర్లు తీసుకువచ్చి కాలువలో పోశారని విమర్శించారు. జగన్ హయాంలోని ఐదేళ్లలో ఉత్తరాంధ్ర ప్రాజెక్టులని నిర్లక్ష్యం చేశారని ధ్వజమెత్తారు. రూ.2 వేల కోట్లతో ఉత్తరాంధ్ర ప్రాజెక్టులన్నీ దశలవారీగా పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టును విధ్వంసం చేశారని ఫైర్ అయ్యారు. డయాఫ్రాం వాల్‌ను గోదాట్లో కలిపేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వంలో మళ్లీ ఆ ప్రాజెక్టును పరుగులు పెట్టిస్తున్నామని చెప్పుకొచ్చారు. పుష్కరాలకంటే ముందు ఆ ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని మాటిచ్చారు. చింతలపూడి ఎత్తిపోతలను పూర్తి చేసి ఏలూరు, కృష్ణా జిల్లాలకు నీరు అందించేలా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. 1312 టీఎంసీల నీటిని ఏపీ ప్రాజెక్టుల్లో నిల్వ చేసుకునే అవకాశం ఉందని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. 'ప్రస్తుతం 793 టీఎంసీల నీటితో రాష్ట్రంలోని అన్ని రిజర్వాయర్లు కళకళలాడుతున్నాయి. మే 15 తేదీన నారుమళ్లకు నీరిచ్చేలా చర్యలు తీసుకుంటున్నాం. 16 లక్షల హెక్టార్లలో మైక్రో ఇరిగేషన్ సాగుతో దేశంలోనే అగ్రస్థానంలో ఏపీ ఉంది. నీటి నిర్వహణ నుంచి పొదుపు చేసే వరకూ నీటి వినియోగదారుల సంఘాలకు అప్పగిస్తున్నాం. ఏపీ వ్యాప్తంగా భూగర్భ జలాల పెంపునకు పటిష్టమైన చర్యలు చేపడుతున్నాం. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా సగటున 7 మీటర్ల లోతులో భూగర్భజలాలు ఉన్నాయి. భూగర్భజలాలు గణనీయంగా పెరగటంతో కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ మోటార్ల ద్వారా వినియోగం కూడా తగ్గింది. తద్వారా రూ.91 కోట్ల మేర విద్యుత్ కూడా ఆదా అయ్యింది. ఏపీలో 50 శాతం గ్రీన్ కవర్ పెరిగేలా చర్యలు తీసుకుంటున్నాం. ఒక్క తిరుమలలోనే 89 శాతం మేర పచ్చదనం ఉంది. గత పాలనలో గుండ్ల కమ్మ గేట్లు కొట్టుకుపోతే గేట్లు పెట్టేందుకు కూడా కాంట్రాక్టర్లు ముందుకు రాలేదు. వైసీపీ హయాంలో పోలవరం డయాఫ్రాం వాల్ కొట్టుకుపోతే.. దాన్ని కూడా గుర్తించలేదు. జగన్ హయాంలో చేయని తప్పునకు నన్ను 53 రోజుల పాటు జైల్లో పెట్టారు. రాష్ట్రంలోని ప్రతి ఎకరాకూ నీరు ఇవ్వాలనే లక్ష్యంతోనే పనిచేస్తున్నాను. కావేరిపై రెండు రాష్ట్రాలు ఎలా కొట్టుకున్నాయో చూశాం. నీరుంటే ఎలాంటి సమస్యలూ రావు. నీటి భద్రతను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి. కొందరు రాజకీయం కోసమే నీటి సమస్యల్ని తీసుకొస్తున్నారు. ఏపీకి ఉండే వాటర్ సెక్యూరిటీ దక్షిణ భారత్‌లో మరే రాష్ట్రానికీ లేదు. భూమినే జలాశయంగా మార్చి నీటి సంరక్షణ చేయాలని అందరికీ పిలుపునిస్తున్నాను. వ్యవసాయానికి, పరిశ్రమలకు నీరు ఇవ్వడంతో పాటూ ప్రతి ఇంటికీ తాగునీరు ఇస్తే లక్ష్యాన్ని సాధించినట్లే. తెలుగు తల్లికి జలహారతి ఇచ్చేలా ప్రతి ఎకరాకూ నీరిచ్చే ధృఢ సంకల్పంతో పనిచేస్తున్నాం. రాష్ట్రంలో ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు బ్లూ ప్రింట్‌ను కూడా సిద్ధం చేస్తున్నాం' అని సీఎం నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. చేయని నేరానికి నన్ను గత పాలకులు.. 53 రోజులు పాటు జైల్లో పెట్టారు. రాష్ట్రంలో ప్రతి ఎకరాకూ నీరు ఇవ్వాలన్న లక్ష్యంతోనే పని చేస్తున్నా. కావేరిపై రెండు రాష్ట్రాలు ఎలా కొట్లాడుకుంటున్నాయో చూశాం. నీరు పుష్కలంగా ఉంటే ఎలాంటి సమస్యలు రావు. నీటి భద్రతను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి. కొందరు రాజకీయం కోసమే నీటి సమస్యలను తీసుకొస్తున్నారు. ఏపీకి ఉండే వాటర్‌సెక్యూరిటీ దక్షిణ భారత్‌లో మరే రాష్ట్రానికీ లేదు. భూమినే జలాశయంగా మార్చి నీటి సంరక్షణ చేయాలని అందరికీ పిలుపునిస్తున్నా. సాగునీరు, పరిశ్రమలకు నీరు, ప్రతి ఇంటికీ తాగునీరు ఇస్తే లక్ష్యం సాధించినట్లే. తెలుగుతల్లికి జలహారతి ఇచ్చేలా ప్రతి ఎకరాకు నీరివ్వాలని సంకల్పం. రాష్ట్రంలో ప్రాజెక్టుల పూర్తికి బ్లూప్రింట్ సిద్ధం చేస్తున్నాం అని చంద్రబాబు వివరించారు.

## ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో కలిసి పిన్న వయస్కుడైన కార్పొరేటర్ గుణకు ఆశీస్సులు



ఖమ్మం, నేటిధాత్రి:
రాష్ట్రంలో పిన్న వయస్కుడైన మునిసిపల్ కార్పొరేటర్ గోవాడ గుణచరిత్ (గుణ)కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు తన ఆశీస్సులు అందజేశారు.కొత్తగా ఏర్పడిన కొత్తగూడెం మునిసిపల్ కార్పొరేషన్ 39వ డివిజన్ (పాల్వంచ) నుంచి గుణ 22 ఏండ్ల చిన్న వయస్సులోనే రాజకీయాలలో ప్రవేశించి బీఆర్ఎస్ నుంచి గెలుపొందారు.పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర గురువారం ఉదయం పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ ని కలిసిన సందర్భంగా గుణను పరిచయం చేశారు.ఈ సందర్భంగా కేటీఆర్ గుణ భుజం తట్టి ఆశీర్వదించారు, అభినందనలు తెలిపారు.

## వెలుగుమట్ల బాధితులకు బీఆర్ఎస్ అండ

### కేటీఆర్, ఎంపీ వద్దిరాజు బాధితుల వద్దకు చేరిక




- 800 కుటుంబాల గుడిసెల కూల్చివేతపై రాజకీయ వేడి
- నిర్వాసితుల శిబిరాన్ని సందర్శించిన బీఆర్ఎస్ నేతలు



ఖమ్మం అర్బన్ మండలం:
వెలుగుమట్లలో గూడు కోల్పోయిన బాధితులను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పరామర్శించారు. వెలుగుమట్ల భూదాన్ భూముల్లో సుమారు 800 కుటుంబాలకు చెందిన బడుగు వర్గాల వారు కొన్నేళ్లుగా గుడిసెలు వేసుకుని జీవనం గడుపుతున్నారు. అధికార పక్షానికి చెందిన ప్రముఖుల ప్రోద్భలంతో పోలీసుల సమక్షంలో మంగళవారం ఉదయం పేదల గుడిసెలు నేలమట్టం కావడం తెలిసిందే. ఈ నేపథ్యంలో గురువారం మధ్యాహ్నం కల్వకుంట్ల తారక రామారావు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, పార్టీ జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు తదితర ప్రముఖులతో కలిసి వెలుగుమట్లకు చేరుకుని నేలమట్టమైన గుడిసెలను పరిశీలించారు. బాధితులతో కలిసి నేలపై కూర్చొని సంఘీభావం తెలిపారు. అనంతరం సమీప అంబేడ్కర్ భవనంలో ఏర్పాటు చేసిన నిర్వాసితుల శిబిరాన్ని సందర్శించి బీఆర్ఎస్ కొండంత అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శాఖ అధ్యక్షుడు రేగా కాంతారావు, డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, మెచ్చా నాగేశ్వరరావు, హరిప్రియ, చంద్రావతి, నాయకులు దిండిగాల రాజేందర్, ఆర్జేసీ కృష్ణ, పగడాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక చర్యలు : జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





మంచిర్యాల,నేటిధాత్రి:
జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో డి.సి.పి. ఎ.భాస్కర్,బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ లతో కలిసి పోలీస్,రవాణా,జాతీయ రహదారులు,రోడ్లు భవనాలు,ఆర్.టి.సి., విద్యుత్,పంచాయతీ రాజ్ శాఖల అధికారులు,మున్సిపల్ కమిషనర్లు,సంబంధిత అధికారులతో రోడ్డు ప్రమాదాల నివారణపై రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు పటిష్టంగా అమలు చేయాలని తెలిపారు.మున్సిపల్ పరిధిలోని రోడ్లపై చెత్త,ఆటంకాలను వెంటనే తొలగించాలని,ట్రాఫిక్ పోలీసు విభాగం రోడ్లపై అనధికార వాహన నిలుపుదల,నిబంధనల ఉల్లంఘన పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.రోడ్లపై తక్కువ ఎత్తు గల బీమ్‌లు,తక్కువ విజిబిలిటీ ఉన్న చోట్ల లైటింగ్ ఏర్పాటు చేయాలని,జాతీయ రహదారులపై రంబుల్ స్ట్రిప్స్,లైటింగ్,జాగ్రత్త సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు.రోడ్లపై అదుపు తప్పిన,ఓవర్ లోడెడ్ వాహనాలు,పరిమితికి మించి వేగంగా వెళ్లే వాహనాలపై చర్యలు తీసుకోవాలని,ట్రాఫిక్ పోలీసు అధికారులు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరి చేయడంలో కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.మున్సిపల్ కమిషనర్లు తమ పరిధిలో రోడ్డు భద్రతకు అవసరమైన చర్యలు చేపట్టాలని,గోదావరి పుష్కరాల నేపథ్యంలో ప్రమాదాల నివారణల భాగంగా లైటింగ్ ఏర్పాట్లు చేయాలని,గ్రామీణ ప్రాంతాలలో అంతర్గత రహదారులలో తగిన జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని,రహదారులపై కేజ్ వీల్స్, ట్రాక్టర్ కేజ్ వీల్స్ వినియోగాన్ని నిలిపివేసేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని,జిల్లా వ్యాప్తంగా వేగ పరిమితి బోర్డులు,హెచ్చరిక బోర్డులు,జాగ్రత్త సూచికలు ఏర్పాటు చేయాలని తెలిపారు. కూరగాయల వ్యాపారులు రహదారులపై విక్రయాలు చేయకుండా ప్రత్యేక మార్కెట్ స్థలాన్ని గుర్తించి తగు ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు.రహదారులపై వాహనాల వేగాని నియంత్రించేందుకు ఏర్పాట్లు చేయాలని,ప్రతి మండల, గ్రామాల పరిధిలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో పట్టుబడిన వారి లైసెన్సులు రద్దుహొచేయాలని, వారి వివరాలు,పరిమితికి మించి లోడింగ్ చేసి తనిఖీలలో పట్టుబడిన వాహనాల వివరాలను మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయాలని తెలిపారు.రహదారులపై సంచరించే పశువులను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గోశాలకు తరలించాలని తెలిపారు.అంతర్గత రహదారులలో కల్వర్టుల దగ్గర సూచికలు ఏర్పాటు చేయాలని,గ్రామపంచాయతీలు,మున్సిపాలిటీలలో కుక్కల బెడదను నివారించడానికి తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఓవర్ లోడింగ్, మితిమీరిన వేగం,డ్రంక్ అండ్ డ్రైవింగ్,రాంగ్ సైడ్ డ్రైవింగ్ లపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.డి.సి.పి. మాట్లాడుతూ నూతన సంవత్సరంలో రోడ్డు ప్రమాదాల నివారణను 20 శాతం మేర తగ్గించేలా లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని,జిల్లాలో హాట్ స్పాట్ లను గుర్తించడం జరిగిందని,నగర పరిధిలో వాహనాల వేగ నియంత్రణ చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని తెలిపారు.రహదారి ప్రమాదాలు,మరణాలు తగ్గించేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వెలుగుమట్ల బాధితులకు ఎంపీ రవిచంద్ర భోజనాలు



ఖమ్మం, ఫిబ్రవరి, నేటిధాత్రి:
ఖమ్మం నగర శివారు వెలుగు మట్లలోని భూదాన్ బోర్డ్ భూమిలో ప్రభుత్వం తొలగించిన గుడిసెలు, నిరాశ్రాయులైన బాధితుల పరామర్శ కు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం ఖమ్మం పర్యటనకు విచ్చేశారు.
యువనేత కేటీఆర్ కు తమ గోడు వెళ్లబోసుకునేందుకు.. తమకు జరిగిన అన్యాయాన్ని వివరించేందుకు వెలుగుమట్ల లో నిరాశ్రయులైన బాధితులు తమ గుడిసెల వద్దకు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.
కేటీఆర్ పర్యటన లో స్వల్ప ఆలస్యం అవ్వడంతో బాధితులంతా ఆకలి, దప్పికతో అలమటిస్తున్నారు. పరిస్థితిని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అప్పటికప్పుడు సుమారు 600 మంది బాధితులకు భోజనాలు, మంచినీటి సదుపాయం కల్పించారు. సర్వం కోల్పోయి నిరాశ్రయులైన బాధితులు భోజనాలు లేక అలమటిస్తున్న తరుణంలో ఘటనా స్థలిలో భోజనాలు ఏర్పాటు చేసిన ఎంపీ రవిచంద్రకు ఋణపడి ఉంటామని బాధితులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆర్య క్షత్రియ కుల సంఘం గ్రామ కమిటీ ఎన్నిక




మొగుళ్ళపల్లి నేటి ధాత్రి:
మండలంలో ఆర్య క్షత్రియ కుల సంఘం మండల అధ్యక్షులు వోటె శ్రీధర్ రావు ఆధ్వర్యంలో.వాగొడ్డుపల్లి, ఇస్సిపేట రెండు గ్రామాలలో ఆర్య క్షత్రియ కుల సంఘం గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన గ్రామ అధ్యక్షులుగా పెర్వాల రాజు,ఉపాధ్యక్షులు ఎండిగ నాగరాజు, చింపాలా గట్టయ్య, ప్రధాన కార్యదర్శి ఎండిగ ప్రభాకర్, సహాయ కార్యదర్శులుగా.ఎండిగ రాజు, హరీష్,కోశాధికారి పెర్వాల దేవరవు,ముఖ్య సలహాదారులు. ఎండిగ శ్రీనివాస్, ఎస్ రాజేశ్వర్ రావు, పెర్వాల రామారావు,ఎండిగ మణి,తిప్పారపు సాంబారావు,గద్దె రవీందర్, చింపాలరమేష్, తిప్పారపు రాజు లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన గ్రామ అధ్యక్షులు ఆరె కులస్తుల సమస్యలను ఎప్పటికప్పుడు మండల. జిల్లా నాయకుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని నాపైన నమ్మకంతో బాధ్యత అప్పజెప్పినందుకు మండల, జిల్లా అధ్యక్షులకు గ్రామ కమిటీ సభ్యులకు అధ్యక్షులు పెర్వాల రాజు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మొగుళ్ళపల్లి మాజీ సర్పంచ్ మోటె ధర్మారావు, మండల నాయకులు.ఖరాబు రామారావు, మోటె దేవరవు,కరట్లపల్లి బాబురావు, లటికే విరమల్లు,నాగలగాని హనుమంతు, నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యోగాల పేరుతో మోసం - నిజమైన నిందితులు ఎవరూ?

### శ్రీమాన్‌పై ఆరోపణలు న్యాయమా? : డా. సురేష్ బాబు





హన్మకొండ, నేటిధాత్రి:
ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి కొందరు వ్యక్తులు మోసాలకు పాల్పడిన ఘటనలు బయటకు వస్తున్న నేపథ్యంలో, ఆ తప్పును కార్పొరేటర్ పోతుల శ్రీమాన్‌పై రుద్దడం అన్యాయమని ఆయన అనుచరులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎవరైనా వ్యక్తులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం డబ్బులు వసూలు చేసి ఉంటే, దానికి బాధ్యులు వారే గాని ప్రజల మధ్య విశ్వాసం సంపాదించిన నాయకుడిని లక్ష్యంగా చేసుకోవడం సరైంది కాదని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఆర్థిక లావాదేవీలు జరిగి ఉంటే వాటిపై సమగ్ర దర్యాప్తు జరిపి నిజానిజాలు అధికారులు నిగ్గు తేల్చాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం ద్వారా ఒక నాయకుడి ప్రతిష్టను దెబ్బతీయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని సూచిస్తున్నారు. శ్రీమాన్ ఎప్పుడూ ప్రజల కోసం పనిచేసే నాయకుడని, ఏవైనా అక్రమాలు జరిగి ఉంటే చట్టపరంగా పూర్తి విచారణ జరగాలని, నిజం వెలుగులోకి రావాలని అనుచరులు కోరుతున్నారు.
"నిజం బయటపడితేనే ప్రజలకు న్యాయం జరుగుతుంది" అని వారు స్పష్టం చేస్తున్నారు.

### కార్పొరేటర్ పోతుల శ్రీమాన్ అరెస్ట్‌పై అనుమానాల మబ్బులు -- రాజకీయ కక్షసాధింపేనా?

స్థానిక ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాడుతూ ముందుండే కార్పొరేటర్ పోతుల శ్రీమాన్ అరెస్ట్ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రజల మధ్య బలమైన ఆధారాన్ని సంపాదించుకున్న నాయకుడిని రాజకీయంగా ఎదుర్కోలేక, దొంగ దెబ్బలు తీయడం ఇదేనా అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. శ్రీమాన్ ఎప్పుడూ ప్రజా సమస్యలపై రాజీ పడని నాయకుడు. కాలనీల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, పేదల సమస్యల పరిష్కారంలో ఆయన చురుకైన పాత్ర ప్రజలకు తెలిసిందే. అలాంటి నాయకుడిపై అకస్మాత్తుగా కేసులు పెట్టి అరెస్ట్ చేయడం వెనుక రాజకీయ కుట్ర ఉందని ఆయన అనుచరులు ఆరోపిస్తున్నారు.
ఎమ్మెల్యే వద్ద శ్రీమాన్ పలుకుబడిని తగ్గించేందుకు కొందరు రాజకీయ శత్రువులు పన్నిన పన్నాగమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ప్రజాదరణ పెరుగుతుండటంతో భయపడిన ప్రత్యర్థులు అధికార యంత్రాంగాన్ని ఉపయోగించుకున్నారనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. ప్రజల కోసం పోరాడే నాయకుడిని అణచివేయాలనే ప్రయత్నాలు ఎప్పుడూ విఫలమయ్యాయని చరిత్ర చెబుతోంది. శ్రీమాన్ అరెస్ట్‌పై సమగ్ర విచారణ జరిపి, వెంటనే ఆయనను విడుదల చేయాలని డివిజన్ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. "ప్రజల మనిషి శ్రీమాన్‌కు న్యాయం చేయాలి" అని అనుచరులు నినదిస్తున్నారు. రాజకీయ కక్షసాధింపులకు బలైన నాయకుడికి ప్రజల మద్దతు మరింతగా పెరుగుతుందనే భావన వ్యక్తమవుతోంది.

## అప్పుడు అన్న...ఇప్పుడు చెల్లి

### స్కూల్‌లో గుండెపోటుతో బాలిక మృతి

జయపుర, నేటిధాత్రి:
తొమ్మిదేళ్ల బాలిక స్కూల్‌లో ఆడుకుంటూ కార్డియాక్ అరెస్ట్‌తో కుప్పకూలి పోయింది. రాజస్థాన్‌లో ఈ విషాదకర ఘటన చోటు చేసుకుంది. కార్డియాక్ అరెస్ట్ కారణంగానే ఆ బాలిక చనిపోయినట్టు వైద్యులు ధ్రువీకరించారు. మరో విషాదకర విషయం ఏంటంటే.. ఆ బాలిక అన్న కూడా కొన్ని నెలల కిందట కార్డియాక్ అరెస్ట్ కారణంగానే ప్రాణాలు కోల్పోయాడు. రాజస్థాన్‌లోని నాగౌర్ జిల్లాకు చెందిన రాజేంద్ర బపేడియా అనే వ్యక్తి తొమ్మిదేళ్ల కూతురు దివ్య స్థానికంగా ఉన్న ఓ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఐదో తరగతి చదువుతోంది. ఈనెల 23వ తేదీన ఎప్పటిలాగానే దివ్య స్కూల్‌కు వచ్చింది. ఉదయం ప్రేయర్ సమయానికి ముందు తోటి పిల్లలతో కలిసి స్కూల్ గ్రౌండ్‌లో ఆడుకుంది. ఆ సమయంలో ఉన్నట్టుండి దివ్య కుప్పకూలిపోయింది. పాఠశాల సిబ్బంది వెంటనే ఆ బాలికను హాస్పిటల్‌కు తరలించారు. హాస్పిటల్‌కు తీసుకెళ్లే సమయానికే ఆ బాలిక ప్రాణాలు కోల్పోయింది . బాలిక శరీరంపై ఎలాంటి గాయాలూ లేవు. దీంతో ఆ బాలిక కార్డియాక్ అరెస్ట్ కారణంగానే చనిపోయి ఉంటుందని వైద్యులు తెలిపారు. దివ్య అన్న అభిషేక్ కూడా కొన్ని నెలల కిందట ఇంట్లో ఆడుకుంటూ కుప్పకూలిపోయాడు. హాస్పిటల్‌కు తీసుకెళ్లే సరికే ప్రాణాలు కోల్పోయాడు. తాజాగా దివ్య కూడా అదే తరహాలో ప్రాణాలు కోల్పోయింది. నెలల వ్యవధిలోనే రాజేంద్ర కుటుంబం ఇద్దరు పిల్లలనూ కోల్పోవడం విషాదకరం.

# సిరిసిల్ల చిన్న బోనాలకు బాకీ ఉన్న కేంద్ర మంత్రి బండి సంజయ్



**సిరిసిల్లటౌన్, నేటిధాత్రి:** సిరిసిల్ల పట్టణ కేంద్రంలోని పదవ10వ వార్డ్ చిన్న బోనాల లోని గ్రామ దేవత శ్రీ పోచమ్మ తల్లి దేవాలయం నిర్మాణానికి పది లక్షలు ఇస్తాను అని, స్వయంగా నాతో, మా ప్రజలకు చెప్పమని మాట ఇచ్చారు. ఆ మాటను నమ్మి, మా ప్రజలు మీకు అఖండ మద్దతూ ఇచ్చారు లాస్ట్ టైం ఎంపీ పార్లమెంట్ ఎలక్షన్లలో చిన్న బోనాలకు మాటిచ్చాడని ఇప్పటివరకు ఆ మాటను నిలబెట్టుకోలేకపోయాడని మాజీ కౌన్సిలర్ బోల్గం నాగరాజుగౌడ్ విన్నవించాడు. అంతేకాకుండా ముందు సిరిసిల్లలో ఉన్న 82 బూతుల్లో, నేను బాధ్యత వహించిన 3 బూతుల్లో 80% కంటే ఎక్కువ ఓట్లు బీజేపీ కీ వేసి, మీకు అత్యధిక మెజార్టీ అందించాము. మీరు గెలవడానికి మా వార్డ్ ప్రజలు తమ వంతు బాధ్యతను నెరవేర్చారు.కానీ మీరు గెలిచిన తర్వాత రెండుసంవత్సరాలు గడిచిపోయినా, మీరు ఇచ్చిన హామీని నిలబెట్టుకునే చిత్తశుద్ధి కూడా చూపలేదు.హిందూ ధర్మం, హిందూ దేవతల పరిరక్షణ పేరుతో రాజకీయాలు చేసే మీరుఅదే హిందూ దేవత ఆలయ నిర్మాణానికి ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేకపోయారని , అది మీ వైఫల్యం కాదు అది మీ రాజకీయ ద్వంద్వ వైఖరికి నిదర్శనం.మాటలు చెప్పడం సులువు...మాట నిలబెట్టుకోవడం,నాయకత్వం.ప్రజల ఓట్లతో గెలిచి, ప్రజల విశ్వాసాన్ని మర్చిపోవడం ప్రజాస్వామ్యానికి అవమానం దేవాలయం పేరుతో ఓట్లు తీసుకుని, దేవాలయం నిర్మాణాన్ని మర్చిపోవడం విశ్వాస గాతకం.కాబట్టి, మీరు ఇచ్చిన హామీ ప్రకారం ?10 లక్షలను వెంటనే మంజూరు చేసి, పోచమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి సహకరించాలి.అని మాజీ చిన్నబోనాల కౌన్సిలర్ నాగరాజు గౌడ్ తెలిపారు అంతేకాకుండా చిన్న బోనాల గ్రామ ప్రజలు కూడా ఈ కార్యక్రమం పాల్గొన్నారు.

# సొంతింటి కళ కాంగ్రెస్ ప్రభుత్వంతో నే సాధ్యం మునిసిపల్ చైర్ పర్సన్ కంటం శిరీష కృష్ణారెడ్డి



**మేడ్చల్, నేటిధాత్రి:** పేద నిరుపేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని మునిసిపల్ చైర్ పర్సన్ కంటం శిరీష కృష్ణారెడ్డి అన్నారు. అలియాబాద్ మునిసిపల్ పట్టణంలో గురువారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు దుద్దేడి జానకి, చిక్కా లక్ష్మి, సొప్పరి విజయ, జీనా సావిత్రిలు నూతనంగా నిర్మించనున్న ఇండ్లకు ముగ్గులు పోశారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి 6 గ్యారంటీలు అందుతాయాన్నారు. నూతనంగా ఇండ్ల నిర్మాణం చేపడుతున్న లబ్దిదారులు నాణ్యత ప్రమాణాలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 20వ వార్డు కౌన్సిలర్ మౌనిక దినేష్, మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఇష్టపడి చదవండి.. లక్ష్యాన్ని సాధించండి




**పదో తరగతి విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస నిపుణులచే ప్రత్యేక తరగతులు ప్రారంభం... 8 వేల మంది విద్యార్థులకు సొంత నిధులచే ప్రత్యేక మోటివేషన్ క్లాసులు.. పరీక్షా సామాగ్రి పంపిణీ..... ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి...**




**పాటన్‌చెరువు, నేటిధాత్రి:** ప్రతి విద్యార్థి జీవితంలో 10వ తరగతి పరీక్షలు అత్యంత కీలకమని, ఇష్టపడి చదివి.. అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. గురువారం పటాన్చెరు పట్టణంలోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్లో.. పటాన్చెరు, జెపి కాలనీ డివిజన్లతో పాటు ఇస్నాపూర్ మున్సిపాలిటీ, ఇంద్రేశం మున్సిపాలిటీ, పటాన్చెరు మండల పరిధిలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో 10వ తరగతి విద్యనభ్యసిస్తున్న 3000 వేల మంది విద్యార్థినీ విద్యార్థులకు తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన వ్యక్తిత్వ వికాస ప్రేరణ తరగతులను ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి జీవితంలో అత్యంత కీలకమైన పదవ తరగతి పరీక్ష సమయంలో ఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలి అన్న అంశంపై ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు చంద్రయ్యచే ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షలు పూర్తయ్యే వరకు ఇంట్లో ఫోన్లు, టీవీలకు పిల్లలను దూరంగా ఉంచాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం సొంత నిధులచే కొనుగోలు చేసిన పరీక్ష మెటీరియల్ విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నాగేశ్వర రావు నాయక్, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, ప్రైవేట్ పాఠశాలల హెడ్ మాస్టర్లు, కరస్పాండెంట్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీరామాంజనేయ ఆలయం భూమి పూజ



**బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి**

**భూపాలపల్లి, నేటిధాత్రి:** టేకుమట్ల మండల కేంద్రంలో నిర్మించబడనున్న శ్రీరామాంజనేయ ఆలయం ఆలయ భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ పవిత్ర కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిధర్ రెడ్డి హాజరై వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య భూమి పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కీర్తి రెడ్డి మాట్లాడుతూ దేవాలయాలు కేవలం ఆరాధన స్థలాలు మాత్రమే కాకుండా మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలని తెలిపారు. గ్రామ ప్రజల ఆధ్యాత్మిక అభివృద్ధికి ఆలయాలు కేంద్ర బిందువులుగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఆలయ నిర్మాణానికి గ్రామ ప్రజలు అందిస్తున్న సహకారం అభినందనీయం అని, త్వరలోనే నిర్మాణ పనులు పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చదువు రామచంద్ర రెడ్డి మండల అధ్యక్షులు గుర్రపు నాగరాజు గౌడ్ మాజీ మండల అధ్యక్షుడు దేశెట్టి గోపాల్ జిల్లా కోరసురేందర్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి బండారి సమ్మయ్య సుబ్బక్కపల్లె సర్పంచ్ బొడ్డు రాజేందర్ చాటకూల్ల తిరుపతి మేకల వీరారెడ్డి పంజాల కుమార్ శ్రీపతి శివ నూనెటి అరుణ్ కుమార్ బండపల్లి ఉపసర్పంచ్ ఆర్ అశోక్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యాదాద్రి కి కొత్త కలెక్టర్



**యాదగిరిగుట్ట, నేటిధాత్రి:** 2015 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి అనురాగ్ జయంతి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన బదిలీల్లో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్‌గా నియమితులయ్యారు. అంతకుముందు ఆయన జీహెచ్‌ఎంసీ రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్‌గా విధులు నిర్వహించారు. ఇక్కడ ఇప్పటివరకు కలెక్టర్ గా బాధ్యతలు నిర్వర్తించిన హన్మంతరావు దేవదాయ శాఖ డైరెక్టర్‌గా నియమితులయ్యారు.

# ఆలేరు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లకు సన్మాన సభ



**యాదాద్రి, నేటిధాత్రి:** ఆలేరు పట్టణంలోని దొంతిరి సోమిరెడ్డి గార్డెన్స్ లో బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ లకు పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన సభ కార్యక్రమంలో పాల్గొని కౌన్సిలర్ లను సన్మానించి సభని ఉద్దేశించి ప్రసంగించిన మాజీ డిసిసిబి చైర్మన్, టెస్కాబ్ మాజీ వైస్ ఛైర్మన్ లిగొంగిడి మహేందర్ రెడ్డి. గారు మరియు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ వస్పరి శంకరయ్య, మాజీ వైస్ చైర్మన్ మొరిగాడి మాధవి-వెంకటేష్, బేతి రాములు, హరినాథ్, ఫిలిప్, గ్యాధపాక నాగరాజు, కూతాటి అంజన్ తదితరులు పాల్గొన్నారు..

# ఉపాధి కూలిలకు ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిని



**జహీరాబాద్, నేటిధాత్రి:** కొల్లూరులో ఉపాధి కూలిలకు వైద్య సిబ్బంది మరియు గ్రామ పంచాయితీ పాలకవర్గం అధ్వర్యంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు మరియు మందులు పంపిని చెయ్యడం జరిగింది,ఎండలు తీవ్రత పెరుగుతున్న దృశ్యా ఉపాధి కూలిల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకుని వైద్య సిబ్బంది మరియు కొల్లూరు గ్రామ పాలకవర్గం అధ్వర్యం ఈ కార్యక్రమము చేపట్టడం జరిగింది మరియు అనారోగ్యం బారినపడకుండా తగు జాగ్రత్తలు వైద్య సిబ్బంధి తెలియచేయడము జరిగినది ...ఈ కార్యక్రమములో గ్రామ పాలకవర్గం, వైద్య సిబ్బంధి మరియు గ్రామ పెద్దలు పాలుగొన్నారు..

# ఆలయానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే జిఎస్సార్



**భూపాలపల్లి, నేటిధాత్రి:** టేకుమట్ల మండలం కేంద్రంలో భక్తుల ఆధ్యాత్మిక ఆకాంక్షలను నెరవేర్చే దిశగా శ్రీ శివ రామాంజనేయ స్వామి నూతన ఆలయ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ నిర్మాణ పనులను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆలయ నిర్మాణం గ్రామ ప్రజల ఐక్యతకు, ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ ఆలయానికి 30 లక్షల రూపాయల నిధులు మంజూరి చేయిస్తానని హామీ ఇచ్చారు. దేవాలయ అభివృద్ధికి తాము సంపూర్ణ సహకారం అందిస్తామని కూడా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, భక్తులు స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి అధికారులతో రివ్యూ మీటింగ్

**భూపాలపల్లి, నేటిధాత్రి:** ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రాధాన్యత రంగాలకు 2971.20 కోట్లు రుణాలు అందించడం లక్ష్యం కాగా డిసెంబర్ మాసం నాటికి 1937.21 కోట్ల రుణాలు అందించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో జిల్లా కన్సల్టేటివ్, జిల్లా స్థాయి రివ్యూ కమిటీ జిల్లా స్థాయి ఇంప్లిమెంటేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కమిటీ సమావేశంలో నిర్దేశించిన లక్ష్యాల మేరకు రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లకు సూచించారు. మున్సిపల్, గ్రామ పంచాయతీ పరిధిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించేందుకు కార్యాచరణ తయారు చేయాలని సూచించారు. రుణ లక్ష్య సాధనలో మరింత ప్రగతి సాధించేందుకు బ్యాంకర్లు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. జిల్లాలో పంట రుణాలు, ఎం.ఎస్.ఎం.ఈ, హౌసింగ్, విద్య, వ్యవసాయ రుణాలను సమీక్షించారు. ప్రభుత్వ పథకాలు అమలులో లబ్ధిదారులకు ఎలాంటి జాప్యం లేకుండా రుణాలు అందించాలని అన్నారు. ఆయా బ్యాంకుల్లో పెండింగ్ లో ఉన్న యూనిట్లను బ్యాంకు అధికారులను సంప్రదించి రుణ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. రికవరీ శాతాన్ని పెంచేందుకు అధికారులు గ్రామ స్థాయిలో లబ్దిదారులకు అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం ఇస్తున్న నిధులు బ్యాంకర్లు నీడలా చేయొద్దని అలా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో పాడి పరిశ్రమకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అదే విధంగా కోళ్ల ఫారాలు నెలకొల్పుకునేందుకు సెరికల్చర్ చేపట్టేందుకు అధిక మొత్తంలో రుణాలు ఇచ్చే విధంగా కృషి చేయాలని అన్నారు. ప్రాధాన్యతా రంగాలకు సకాలంలో రుణాలు అందివాలని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు




తెలిపారు. పంట రుణాలు చెల్లించిన రైతులకు తిరిగి రెన్యూవల్ చేయడం లేదని, ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక సాయాన్ని ఆపుతున్నారని అన్నారు. రెన్యూవల్ కాకుండా ఇబ్బందులు పడే 100 మంది రైతులను చూపిస్తానని అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, రుణాలు చెల్లించని వారికి అవగాహన కల్పించి వసూలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కానీ ఇబ్బందులకు గురిచేయొద్దని సూచించారు. బ్యాంకర్లు రుణాలు ఇచ్చి పుచ్చుకునే ధోరణితో ప్రజలు, రైతులతో మంచిగా ఉండాలని, అపుడే లావాదేవీలు బాగా జరుగుతాయని స్పష్టం చేశారు. మొండి కేసులు వివరాలు నాకు చెప్పండి నేను వసూలు చేసే బాధ్యత తీసుకుంటానని తెలిపారు. బ్యాంకర్లు రైతులను ఇబ్బంది పెట్టకుండా రిలేషన్ మెయింటైన్ చేయాలని సూచించారు. కొంతమంది బ్యాంకర్లు వల్ల మంచి రైతులు సైతం ఇబ్బంది పడుతున్నారని ... సక్రమంగా చెల్లించని వారు మంచిగా రుణాలు తీసుకుంటున్నారని అన్నారు. ఈ ప్రాంతంలో డైరీ యూనిట్ కు మంచి అవకాశం ఉందని, డైరీ యూనిట్ ఏర్పాటు కు రుణ సదుపాయం కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య,ఆర్.బి.ఐ. ఎల్.డి.ఓ యశ్వంత్ సాయి, నాబార్డ్ డీడీఎం చంద్రశేఖర్, యూబీఐ డిజిఎం, టిజిబి ఆర్ ఎం, ఎల్.డి.ఎం. ఎ.తిరుపతి, జిల్లా అధికారులు, బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది.



**నల్లబెల్లి, నేటిధాత్రి:** మండలంలోని నారక్క పేట, గుండ్లపాడు గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ నాయకుల కుటుంబ సభ్యుల వివాహాది కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట మాజీ వైస్ ఎంపీపీ గందె శ్రీలత శ్రీనివాస్ గుప్తా, సర్పంచ్ దండేమ్ సంపత్, ఉప సర్పంచ్ సూరబోయిన రాంబాబు, మాజీ ఎంపిటిసిలు, సర్పంచులు, గ్రామ పార్టీ అధ్యక్షులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ నియోజకవర్గంలో దారుణమైన రోడ్ల పరిస్థితుల గురించి అత్యవసర విజ్ఞప్తి



**జహీరాబాద్, నేటిధాత్రి:** గత 15 సంవత్సరాలుగా, ఈ రోడ్లు మరమ్మతులు చేయబడలేదు, దీనివల్ల ప్రయాణికులు, వాహన యజమానులు వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా, ఝరాసంగం నుండి దిగ్వాల్ రోడ్డు మార్గం పూర్తిగా దెబ్బతిన్న స్థితిలో ఉంది. పదే పదే అభ్యర్థనలు చేసినప్పటికీ, ఎటువంటి నిర్దిష్ట చర్యలు తీసుకోలేదు, ఇది ప్రజా సేవ మరియు పాలన గురించి తీవ్రమైన ఆందోళనలను లేవనెత్తుతోంది. భారత రాష్ట్ర సమితి పాలనలో గత 10 సంవత్సరాలలో మాత్రమే కాకుండా, ప్రస్తుత భారత జాతీయ కాంగ్రెస్ - తెలంగాణ ప్రభుత్వంలో కూడా, ఈ సమస్యను పరిష్కరించే దిశగా ఎటువంటి పురోగతి కనిపించలేదు.

# శ్రీ నాగులమ్మ జాతర పోస్టర్ ఆవిష్కరణ




**మార్చి 3 వ తేదీ నుండి 7 వ తేదీ వరకు జాతర ఉత్సవాలు,... 5 వ తేదీన నిండు జాతర...**

**మంగపేట, నేటిధాత్రి:** శ్రీ నాగులమ్మ జాతర పోస్టర్ ను మీడియా సమక్షంలో నాగులమ్మ గుడి ప్రధాన ధర్మకర్త, ఆలయ పూజారి, ఆలయ మేనేజింగ్ బాడిశ రామకృష్ణ స్వామీశ్రీ రామ కృష్ణ సేవ ట్రస్ట్ చైర్మన్ బి ఆర్ ఎస్ పార్టీ ములుగు జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బాడిశ నాగరమేష్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో ఆలయ పూజారులు, సిబ్బంది, గ్రామస్తులు, సన్నిహితులు పాల్గొన్నారు



# ఉపాధ్యాయులకు ఆరోగ్య పథకంలో0.5 శాతం కు తగ్గించాలి

▶▶నగదు రహిత ఆరోగ్య పథకంలో ఉపాధ్యాయుల వాటా బేసిక్ పేలో 1.5 నుండి 0.5 శాతం కు తగ్గించాలి... ▶▶తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ డిమాండ్.... ▶▶సి. పి. ఎస్.ఉద్యోగుల ఉద్యోగ విరమణ అనంతరం ఈ పథక అమలు పై స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలి.... ▶▶డిఏలు,పిఆర్సీఇవ్వక పోగా ఆరోగ్య పథకానికి ఉద్యోగస్తుల జీతం లో వాటా రూపంలో అధిక కోతలా.... ▶▶ఆర్థికంగా నష్టపోతున్న ఉద్యోగులు ఉపాధ్యాయులు- టి పి టి ఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి నన్నపురాజు నరసింహరాజు





**కేసముద్రం, నేటిధాత్రి:** ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన నగదు రహిత ఆరోగ్య పథకం నిజంగా అభినందనీయం అయినప్పటికీ ఈ పథకం అమలుకై ఉద్యోగస్తుల జీతంలో మూల ధనం లో 1.5 శాతం ప్రతి నెల కోత విధించడం సమంజసం కాదని, ప్రభుత్వం తక్షణమే పునః సమీక్ష జరిపి నిమిత్తమాత్రంగా 0.5 శాతం ఉండేలా చర్య తీసుకోవాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో టి పి టి ఎఫ్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ నెతృత్వంలో కేసముద్రం( వి )ప్రాథమిక పాఠశాలలో , ప్రధాన కార్యదర్శి నన్నపురాజు నరసింహ రాజు నేతృత్వంలో అర్పణపల్లి పాఠశాలలో ఈ విషయమై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సురేందర్ మాట్లాడుతూ ఉద్యోగ,ఉపాధ్యాయులు ప్రభుత్వంలో భాగమేనని, వీరి సంక్షేమం చూడాల్సిన పూర్తి బాధ్యత ప్రభుత్వానిదేనని,వీరికి వైద్యాన్ని ఉచితంగా అందించాల్సి ఉందని , కానీ ఉద్యోగుల నుండి ప్రతి నెల వారి వాటా రూపంలో అధికం గా జీతం లో కోత విధించడం అన్యాయమేనన్నారు. ఇది ప్రైవేటు హెల్త్ ఇన్సూరెన్స్ చేసినట్లుగానే ఉందని అభిప్రాయపడ్డారు.అంతే కాదు పెన్షన్ లేని ( సి పి ఎస్ ) ఉపాధ్యాయుల ఉద్యోగ విరమణ అనంతరం వారికి పెన్షన్ రానందున ఏ విధంగా ఈ నగదు రహిత వైద్యాన్ని అందిస్తారో స్పష్టత లేదన్నారు.వారి ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం ఏ విధంగా హామీ ఇస్తుంది? అని ఆయన ప్రశ్నించారు.ఇది కేవలం ఆర్థిక అంశం మాత్రమే కాదు --- ఉద్యోగుల భవిష్యత్తు భద్రత, కుటుంబాల సంక్షేమం కూడా ఇందులో భాగమేనని అన్నారు. అలాగే ఈ పథకాన్ని కస్తూరిబా, మోడల్ స్కూల్లో పనిచేసే ఉపాధ్యాయులకు కూడా వర్తింపచేయాలని కోరారు. ప్రభుత్వం తక్షణమే స్పందించాల్సిందిగా ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు వీసం నర్సయ్య, ఊట్కూరి ప్రణయ్ కుమార్, అప్పాల నాగరాజు, ఉపాధ్యాయులు భూక్య శ్రీను, విజయ్, సురేష్ కుమార్,రమాదేవి, సోమ శ్రీను తదితరులు పాల్గొన్నారు

# సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గా పూర్తి బాధ్యతలు చేపట్టిన గరిమా అగర్వాల్



**సిరిసిల్లటౌన్, నేటిధాత్రి:** రాజన్న సిరిసిల్ల జిల్లాకు పూర్తిస్థాయి జిల్లా కలెక్టర్‌గా 2019 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారిణి గరీమా అగ్రవాల్ నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. గరీమా అగ్రవాల్ ప్రస్తుతం జిల్లా కలెక్టర్‌గా (స్థానిక సంస్థలు) విధులు నిర్వహిస్తున్నారు. గత కొంతకాలంగా జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్‌గా కూడా అదనపు బాధ్యతలను విజయవంతంగా నిర్వర్తించారు.ఇన్‌ఛార్జ్ కలెక్టర్‌గా ఉన్న సమయంలో జిల్లాలోని పరిపాలనా వ్యవస్థపై, ప్రజా సమస్యలపై ఆమె మంచి పట్టు సాధించారు.జిల్లా యంత్రాంగాన్ని సమర్థవంతంగా నడిపిస్తున్న ఆమె పనితీరును గుర్తించిన ప్రభుత్వం, ఆమెను పూర్తిస్థాయి కలెక్టర్‌గా నియమిస్తూ నిర్ణయం తీసుకుంది.గరీమా అగ్రవాల్ నియామకం పట్ల జిల్లా అధికారులు మరియు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పూర్తిస్థాయి బాధ్యతలు చేపట్టడం ద్వారా జిల్లా అభివృద్ధి పనులు మరింత వేగవంతం కానున్నాయి.

# విద్యార్థుల నైపుణ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

▶▶గీసుగొండ మండలం ధర్మారం ప్రభుత్వ పాఠశాల సందర్శన

▶▶వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**నర్సంపేట, నేటిధాత్రి:** విద్యార్థులు ప్రతి సబ్జెక్టులో అవసరమైన మూలాధార నైపుణ్యాలను పూర్తిగా సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు.గీసుగొండ మండలంలోని ధర్మారం ఎంపీపీఎస్ పాఠశాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం సందర్శించారు.ఫౌండేషనల్ లీటరసీ,న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్) కార్యక్రమం అమలు విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా 2వ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న గణిత పరీక్షను పరిశీలించి, విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలను అంచనా వేస్తున్న విధానంపై వివరాలు తెలుసుకున్నారు.ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్ ద్వారా విద్యార్థుల సామర్థ్యాలను ఆప్ లో నమోదు చేస్తున్న విధానాన్ని పరిశీలించి తగు సూచనలు చేశారు.విద్యార్థులు ప్రతి సబ్జెక్టులో అవసరమైన మూలాధార నైపుణ్యాలను పూర్తిగా సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, నేర్చుకునే ప్రక్రియను ఆసక్తికరంగా మరియు ఫలప్రదంగా నిర్వహించాలని సూచించారు. ప్రతి విద్యార్థి ప్రగతిని నిరంతరం ట్రాక్ చేస్తూ, అవసరమైన అకాడమిక్ సహాయాన్ని అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి బి. రంగయ్య నాయుడు, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ సుజన్ తేజ ,ఎంఈఓ రవీందర్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అధికారం కోల్పోయామని అధికారం ఉన్న కాంగ్రెస్ పార్టీపై విష ప్రచారం చేస్తున్న బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు....



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండల కేంద్రంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయులకు సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ. పదేళ్లు అధికారంలో ఉండి .సిరిసిల్లకు చేసింది ఏమీ లేదని. మందు డబ్బులు. పంచనని గొప్పలుగొప్పలు చెప్పి ఎమ్మెల్యే గెలిచిన .వ్యక్తివినీవు కాదా కేటీ రామారావు. అలాగే కుక్కని పెట్టి చెప్పులు పెట్టి గెలిపించు.కుంటాను అని అహంకారం మాటలు అదే సిరిసిల్లలో గల్లీలో తిరిగే వరకు .తెచ్చాయని. గత జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కేటీఆర్ అట్టర్ ఫ్లాప్ అయ్యిందు అని సిరిసిల్లలో కేటీఆర్ పాలనలో పెరిగిన అహంకార దోపిడీ అని. 116 మున్సిపాలిటీలు 97 మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరవేశం. అదే సిరిసిల్లలో మెరుగైన స్థానంలో కాంగ్రెస్ ప్రజలు ఇప్పుడిప్పుడే అర్థం చేసుకుంటున్నారని. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలు చేత మన్ననలు పొందుతుందని. అలాంటిది. రాష్ట్ర అభివృద్ధిని చూస్తూ ఓర్వలేక కాంగ్రెస్ పార్టీపై విషపు .రాతలు రాపిస్తే.చూస్తూ.ఊరుకున్న ప్రసక్తే లేదని ఈ సందర్భంగా హెచ్చరిస్తూ. కేటీ రామారావు రాష్ట్ర నాయకుడు కాదు సిరిసిల్ల గల్లీ నాయకుడు అని. గల్లి స్థాయి ఆత్మ.రతనంలో కేటీఆర్ ఉన్నాడని. కేటీఆర్ నాయకత్వంలో ప్రతి మున్సిపల్ ఎన్నికల్లో తేట.తెల్లమైందని ఈ సందర్భంగా తెలియజేశారు. అలాగే కేటీఆర్ నాయకత్వంలో. తాము ప్రత్యేకంగా ఏర్పరచు కొన్న బ్రోకర్లతో. విష ప్రచారం చేయిస్తున్నారని. కొందరు కాంగ్రెస్ పార్టీ పై విషయం చిమ్మే కార్యక్రమాలు చేపడుతూ కేటీఆర్ చెప్పు చేతల్లో ఉండే కొందరు మూర్ఖులు ఉన్నారని. వారు ఎవరో ఏమిటో ఎలాంటి వారో ప్రజల సమక్షంలో సరైన సమయంలో. ప్రజలే బుద్ధి చెప్పే పరిస్థితులు ఉన్నాయని అవి కూడా దగ్గరలో ఉన్నాయని. మరొక్కసారి కాంగ్రెస్ పార్టీపై విషపు రాతలు.రాపిస్తే.చూస్తూ ఊరుకునే.ప్రసక్తే లేదని కొందరు వ్యక్తులు పనిగట్టుకొని అధికా ర కాంగ్రెస్ పార్టీపై నిందలు వేస్తున్నారని అభివృద్ధిని ఆటంకం కలిగిస్తున్నారని. ప్రజలకు వారధిగా ఉండాలి తప్ప తప్పుడు సంకేతాలు ఇవ్వరాదని జరుగుతున్న అభివృద్ధిని చూపించాలి తప్ప వ్యతిరేకంగా ప్రచారం చేయకూడదని వారు ఎవరో ఎందుకు చేస్తున్నారో ప్రజలందరికీ తెలుసునని. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా తేటతెల్లంఅవుతుందనిఈ సందర్భంగా పాత్రికేయుల సమావేశంలో హెచ్చరించారు. ఇట్టి పాత్రికేయుల సమావేశంలో. తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జలగం ప్రవీణ్. మండపల్లి సర్పంచ్ గాధగోని సాగర్. ఉప సర్పంచ్. భాను. ఎడ్లతిరుపతి.బలసాని శ్రీనివాస్ గౌడ్.గణదికిషన్. పయ్యావుల శ్రీనివాస్. చిలుక శ్రీను.తిరుపతి రెడ్డి. పొన్నాలపరుశరాములు. ఆరెపల్లిబాలు. నాయకులు ప్రజాప్రతినిధులు. లింగాల భూపతి. రాజశేఖర్. బై రీ నేని రాము. సత్తు శ్రీనివాస్ రెడ్డి. మునిగలరాజు.ఎగుర్ల ప్రశాంత్. బండి పరశురాములు.

# యాదాద్రి భువనగిరి కలెక్టర్ బదిలీ



**యాదగిరిగుట్ట, నేటిధాత్రి:** తెలంగాణలో ఐఏఎస్ అధికారుల బదిలీలు జరిగాయి బోనగిరి కలెక్టర్ హనుమంతరావు బదిలీ అయ్యారు ప్రభుత్వం ఆయనను దేవాదాయ శాఖ డైరెక్టర్ గా నియమించింది ఇప్పటివరకు ఈ పదవిలో అదనపు బాధ్యతలు నిర్వహించిన హరీష్ ను ఆ బాధ్యతల నుంచి రిలీవ్ చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి.

# వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ గా ఖీమ్యా నాయక్



**వనపర్తి, నేటిధాత్రి:** వనపర్తి అదనపుకలెక్టర్‌గా బీమ్యా నాయక్ ను రాష్ట్ర ప్రభుత్వం సాధారణ పరిపాలనా ప్రత్యేక విభాగం జీ ఓ ఆర్ టీ న శీ 290 ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది గతంలో లోకల్ బాడీస్ వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ గా బీమ్య నాయక్ విధులు నిర్వహించారు


# అమీన్‌పూర్‌లో ప్రభుత్వ భూముల కబ్జా

▶▶తహసీల్దార్‌కు వినతి పత్రం అందించిన మాజీ వైస్ ఎంపీపీ, మాజీ వార్డు సభ్యులు.... ▶▶ప్రభుత్వ భూములను కాపాడాలి



**పాటన్‌చెరువు, నేటిధాత్రి:** అమీన్‌పూర్ జీహెచ్‌ఎంసీ సర్కిల్ పరిధిలోని అత్యంత విలువైన ప్రభుత్వ భూములను ఆక్రమణల నుంచి కాపాడాలని కోరుతూ మాజీ వైస్ ఎంపీపీ కోకల శ్రీనివాస్ నేతృత్వంలో తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. అధికారులు సానుకూలంగా స్పందించి, ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని కోరారు. బీరంగూడలోని ప్రసిద్ధ శంభునిగుడి సమీపంలోని సర్వే నంబర్ 783లో సుమారు 20 గుంటలు, అలాగే సర్వే నంబర్ 767లో సుమారు 3 గుంటల ప్రభుత్వ భూమి ఉందని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ భూమిని కొంతమంది వ్యక్తులు అక్రమంగా ఆక్రమించడానికి ప్రయత్నిస్తున్నారని, ఇప్పటికే అక్కడ ఆక్రమణలు బహిరంగంగా కనిపిస్తున్నాయని తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వ భూమిని కాపాడకపోతే భవిష్యత్తులో ప్రజా ప్రయోజనాల కోసం, ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాలకు స్థలం కొరత ఏర్పడుతుందని వినతిపత్రంలో వారు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత సర్వే అధికారులతో సదరు సర్వే నంబర్లలో సమగ్ర సర్వే నిర్వహించాలని కోరారు. ప్రభుత్వ భూమికి స్పష్టమైన హద్దులను ఏర్పాటు చేయాలని, అక్రమణలకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో మాజీ వార్డు సభ్యులు సిహెచ్ లింగం గౌడ్, పట్లోళ్ల భాస్కర్ రెడ్డి, అమీన్ పూర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# సేవాలాల్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గారు



**యాదాద్రిగుట్ట, నేటిధాత్రి:** యాదగిరిగుట్ట మండలం మల్లాపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్ పాల్గొన్నారు.ముందుగా జయంతి వేడుకల సందర్భంగా బోగ్ బండార్ కార్యక్రమం నిర్వహించి అనంతరం సమావేశం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు,ఆర్డీవో కృష్ణ రెడ్డి,డీఆర్డీఓ నాగిరెడ్డి గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య గారు సంత్ సేవాలాల్ మహరాజ్ బోధనలు సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు.బంజరాల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహరాజ్ అన్నారు.గిరిజనుల సంస్కృతి సంప్రదాయంలను కాపాడిన మహానియడు,గిరిజనులను అహింస వైపు నడిపిన మహనీయుడు సేవ సత్యం సమానత్వం విలువలను బోధిస్తూ బంజరాల ఐక్యతకు సేవాలాల్ గారు కృషిచేసారన్నారు.


# ఘనంగా చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**శేరిలింగంపల్లి, నేటిధాత్రి:** చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు, లోకసభ విప్ శ్రీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి బిజెపి అసెంబ్లీ కన్టెస్టెడ్ ఎమ్మెల్యే, ఇన్చార్జ్ రవికుమార్ యాదవ్ ఎంపీని మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు రాధాకృష్ణ యాదవ్, సీనియర్ నాయకులు సీతారామ రాజు మరియు పార్టీకి చెందిన ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వీరంతా కలిసి ఎంపీకి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

# అమర వీరుడు సిరిసిగ లక్ష్మణ్ యాదవ్ 16వ వర్ధంతి ఘన నివాళులు అర్పించిన

▶▶ఉమ్మడి మెదక్ జిల్లా డిసిఎమ్మెస్ చైర్మన్ మల్కా పురం శివకుమార్ మరియు బిఆర్ఎస్ నాయకులు



**జహీరాబాద్, నేటిధాత్రి:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గము, జహీరాబాద్ మండలం,హోతి (బి) గ్రామ పంచాయితీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ గౌరవనీయులు శ్రీ దాసరి మచ్చేందర్ గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ అమరవీరుడు సిరిసిగా లక్ష్మణ్ యాదవ్ 16 వ వర్ధంతి సందర్బంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని వారికి ఘన నివాళులు అర్పించి వారి తల్లిదండ్రులను మరియు కుటుంబ సభ్యులు సిరిసిగా జగన్ ,సిరిసిగా శ్రీనివాస్ లను సన్మానించిన ఉమ్మడి మెదక్ జిల్లా డిసిఎమ్మెస్ చైర్మన్ శివ కుమార్,మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ లు విజయ్ కుమార్,పెంటా రెడ్డి జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ,మొగుడం పల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవ రెడ్డి ,ఝరా సంగం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకటేశం,మాజీ కేతకి ఆలయ టెంపుల్ చైర్మన్ నర్సింహా గౌడ్ ,సర్పంచులు గోవర్ధన్ రెడ్డి ,భీం రావ్ ,శ్రీనివాస్ ,అరుణ్ కుమార్ మాజీ సర్పంచులు ,జగదీశ్ ,చిన్న రెడ్డి ,ఈశ్వర్ రెడ్డి ,కరుణ్ రాజ్ ,మండల బిసి ,ఎస్టీ సెల్ అధ్యక్షులు అమీత్ కుమార్ ,హీరు రాథోడ్ హోతి బి గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పర్వేజ్ పటేల్ ,ఉప సర్పంచ్ నాగ లక్ష్మి విష్ణు , నాయకులు ప్రసాద్ ,రవి ,మహమూద్ సాబ్ ,ప్రభు ,ఖలీల్ ,సాలోమన్ ,కుమార్ ,రాజేందర్ ,చింటూ , రాజు , తదితరులు

# మంత్రి సీతక్కని ఘనంగా సన్మానించిన తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్



**ములుగు, నేటిధాత్రి:** దశాబ్దాల తమ చిరకాల కోరికను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందని తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నేతలు తెలిపారు ఉద్యోగులు పెన్షనర్లకు 1.20 కోట్ల ప్రమాద బీమా వర్తింపజేయడంతోపాటు ఉద్యోగులకు పెన్షనర్స్ కు ఆరోగ్య పథకాన్ని రాష్ట్ర క్యాబినెట్ ఆమోదముద్ర వేయడం పట్లకు హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా మేడారం లో శ్రీమతి దానసరి అనసూయ సీతక్కని తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నేతలు పెద్ద సంఖ్యలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు ఉద్యోగులు పెన్షనర్లకు ప్రభుత్వం ప్రకటించిన ఆరోగ్య భీమా పథకాలు చరిత్రలో నిలిచిపోతాయని కొనియాడారు 1998 వ్యాధులకు నగదు రహిత చికిత్సను పొందే విధంగా అవకాశం లభించడం నిజంగా వరమని ఇట్టి బిల్లు జారీ చేయడంతో పాటు క్యాబినెట్ సమావేశంలో పలు సానుకూల నిర్ణయాలను తీసుకోవడం తో కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగుల పక్షపాతి అని మరోసారి తెలియజేశారు అని ములుగు జిల్లా అధ్యక్షులు ఎం.సంపత్ రావు అన్నారు. అలాగే మంత్రి సీతక్క చేతుల మీదుగా మహిళా దినోత్సవ గోడపత్రికను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఏం సంపత్ రావు తో పాటు సెక్రెటరీ కందుల జీవన్ కుమార్ మరియు రాష్ట్ర జిల్లా నాయకులు ప్రకాష్ రెడ్డి కే కొమరయ్య దీప రెడ్డి ఎం రాజు రఫిక్ రాజేశ్వరరావు డి రాజు ప్రేమలత సునీత రహీం అహ్మద్, యశ్వంత్, దేవేందర్ రావు మొదలగు నాయకులు మరియు గెజిటెడ్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణానికి సహకరించండి..

**తోషిబా యాజమాన్యాన్ని కోరిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి**



**పాటన్‌చెరువు,నేటిధాత్రి :**పటాన్చెరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, హాస్టల్ భవనాల నిర్మాణాలకు సిఎస్ఆర్ నిధులు కేటాయించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని తోషిబా యాజమాన్యాన్ని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గురువారం ఉదయం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని రుద్రారం లో గల తోషిబా పరిశ్రమ యాజమాన్యం ప్రతినిధులతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులకు పరిశ్రమ యాజమాన్యం సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. ప్రధానంగా ఇటీవల పటాన్చెరు నియోజకవర్గానికి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మంజూరు కావడం జరిగిందని.. శాశ్వత ప్రతిపాదికన అమీన్పూర్ పరిధిలోని సర్వేనెంబర్ 993లో కళాశాల భవనం, హాస్టల్ భవనాలు నిర్మించేందుకు ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసిందని తెలిపారు. నిధుల కొరత మూలంగా భవన నిర్మాణ పనులు ముందుకు కొనసాగడం లేదని తెలిపారు. ఈ నేపథ్యంలో కళాశాల మరియు హాస్టల్ భవన నిర్మాణాల కోసం 45 కోట్ల 70 లక్షల రూపాయలతో ప్రభుత్వ ఇంజనీరింగ్ అధికారులు అంచనాల రూపొందించడం జరిగిందని వారి దృష్టికి తీసుకెళ్లారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గ పరిధిలోని పారిశ్రామిక రంగానికి అత్యంత ఆవశ్యకమైన ఇంజనీర్లను తయారు చేయడంలో పాలిటెక్నిక్ కళాశాల కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. పాలిటెక్నిక్ కళాశాల హాస్టల్ భవనాల నిర్మాణ కోసం పరిశ్రమ సిఎస్ఆర్ నిధులు కేటాయించి.. అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పరిశ్రమ యాజమాన్యాకి విజ్ఞప్తి చేశారు. వీటితో పాటు నియోజకవర్గ పరిధిలోని గ్రామాలు, మున్సిపాలిటీలు, డివిజన్లో పరిధిలో పారిశుధ్య నిర్వహణలో కీలకమైన వాహనాల కొనుగోళ్లకు సైతం సీఎస్ఆర్ నిధులు కేటాయించాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన పరిశ్రమ యాజమాన్యం ప్రతినిధులు అతి త్వరలోయాజమాన్యంతో చర్చించి సిఎస్ఆర్ నిధులు కేటాయించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు. ఈ సమావేశంలో పరిశ్రమ సిఎండి హిరోషి ఫురుట, డైరెక్టర్ మానవ వనరుల విభాగం కట్టుతోషి మారుమోతో, హెచ్ ఆర్ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల న్యాయ హక్కుల కోసం గళమెత్తిన ట్రెంగ

**ఉద్యోగుల సంక్షేమంపై ప్రభుత్వానికి విజ్ఞప్తి.......**

**ట్రెంగ విజ్ఞప్తిపైసానుకూలంగా స్పందించిన ప్రభుత్వం........**

**కృతజ్ఞతలు తెలిపిన హనుమకొండ జిల్లా అధ్యక్షులు మరుపట్ల మల్లయ్య ........**



**ఐనవోలు,నేటిధాత్రి:**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగులు, పెన్షనర్ల కోసం భీమా మరియు ఆరోగ్య పథకాలు ప్రకటించడం అభినందనీయమని తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ (ట్రెంగ్) హనుమకొండ జిల్లా అధ్యక్షులు మరుపట్ల మల్లయ్య పేర్కొన్నారు. ఈ నిర్ణయం ఉద్యోగుల్లో నమ్మకాన్ని పెంచిందన్నారు.పెండింగ్ డీఏలు, బిల్లులు వెంటనే విడుదల చేయాలినిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల నేపథ్యంలో పెండింగ్‌లో ఉన్న 5 డీఏలను వెంటనే విడుదల చేయాలని కోరారు. అలాగే అన్ని రకాల పెండింగ్ బిల్లులు, సరెండర్ లీవ్, మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులను తక్షణమే చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.పీఆర్సీ అమలు, బకాయిల చెల్లింపు2023 జూలై నుంచి అమలు చేయాల్సిన పీఆర్సీని 40 శాతం తగ్గింపుల్లేకుండా అమలు చేయాలని, పీఆర్సీ బకాయిలను ఒకేసారి వేతనంలో కలిపి చెల్లించాలని డిమాండ్ చేశారు.317 జీఓ, బదిలీలపై స్పష్టత అవసరం317 జీఓ కారణంగా సుదూర ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులను వారి స్వంత జిల్లాలకు బదిలీ చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రస్తుతం ఉన్న బదిలీ నిషేధాన్ని ఎత్తివేసి ప్రతి సంవత్సరం సాధారణ బదిలీలు చేపట్టాలని సూచించారు.నగదు రహిత ఆరోగ్య పథకం అమలుఉద్యోగుల వేతనాల నుంచి ఎలాంటి కోతలు లేకుండా ఆరోగ్య పథకాన్ని నగదు రహిత విధానంలో అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో అమలు చేయాలని, నాన్ గెజిటెడ్ రెవెన్యూ ఉద్యోగులకు జిల్లా, డివిజన్ కేంద్రాల్లో నివాస స్థలాలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# టిటిడి బకాయిలు విడుదల చేయించండి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు




**తిరుపతి,నేటిధాత్రి:**మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని టిటిడి ఆస్తులకు చెల్లించాల్సిన 132 కోట్ల రూపాయల ఆస్తి పన్నును వెంటనే విడుదల చేయించాలని ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు. గురువారం ఉదయం అసెంబ్లీలో జీరో అవర్ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ తిరుపతిలో 395 టిటిడికి చెందిన ఆస్తులు ఉన్నాయన్నారు. వీటిలో విద్య, వైద్య సంస్థలకు ఆస్తిపన్ను మినహాయింపుకు కౌన్సిల్ ఆమోదంతో పాటు ప్రభుత్వ అనుమతి ఉందని ఆయన చెప్పారు. అయితే శ్రీనివాసం, మాధవం, విష్ణు నివాసం అతిథి గృహాలతో పాటు మరో 28 ఆస్తులకు సంబంధించిన పన్ను బకాయిలు ఏళ్ళ తరబడి టిటిడి చెల్లించకోపవడంతో వడ్డీతో కలిపి 132 కోట్లకు చేరిందని ఆయన తెలిపారు. కోర్టు కేసుల పేరుతో టిటిడి ఎప్పటికప్పుడు ఆస్తిపన్ను చెల్లింపుపై దాటి వేస్తుందని ఆయన చెప్పారు. టిటిడి మాత్రం తన అతిథి గృహాలు వినియోగించుకునే భక్తుల నుంచి జిఎస్టీ సైతం వసూళు చేస్తూ కార్పోరేషన్ కు ఆస్తి పన్ను కట్టడం లేదని ఆయన తెలిపారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా స్మార్ట్ సిటీ కింద చేపట్టిన సిటీ ఆపరేషన్స్ సెంటర్ బిల్డింగ్ (మున్సిపల్ పరిపాలనా భవనం) అసంపూర్తిగా మిగిలిపోయిందని ఆయన చెప్పారు. కాంట్రాక్టర్ కు పెండింగ్ చెల్లించడంతోపాటు మిగిలిన పనుల పూర్తి తక్షిణం డబ్బులు ఎంతో అవరసమని ఆయన కోరారు. కావున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు కలుగచేసుకుని నిధులు లేక అవస్థలు పడుతున్న కార్పోరేషన్ కు టిటిడి బకాయిలు ఇప్పించి ఆదుకోవాలని ఆయన కోరారు.

# నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ నూతన పాలకవర్గం బాధ్యత ల స్వీకారం



**నాగర్‌కర్నూలుజిల్లా,నేటిధాత్రి:** నాగర్ కర్నూల్ మున్సిపల్ కార్యాలయంలో నూతన పాలకవర్గం హిందూ, మైనార్టీ, క్రిస్టియన్ మత పెద్దల ఆశీర్వాదంతో బాధ్యతలు స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి గారి సమక్షంలో మున్సిపల్ చైర్మన్ గా తీగల సునీంద్ర వైస్ చైర్మన్గా బాదం రమేష్ గారు బాధ్యతలు స్వీకారం చేశారు అనంతరం నూతన కౌన్సిల్ సభ్యులు కూడా తమ బాధ్యతలను స్వీకరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి గారు మాట్లాడుతూ నాగర్కర్నూల్ పట్టణ అభివృద్ధికి కొత్త పాలకవర్గం సమన్వయంతో పనిచేసే ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆక్షించారు పట్టణంలో మౌలిక సదుపాయాలు అభివృద్ధి శుభ్రత తాగునీరు రోడ్ల నిర్మాణం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సాధించాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, పదో వార్డు మాజీ కౌన్సిలర్ బాదం,, సునీత, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి ఏఈ మాజీ కౌన్సిలర్స్ అధికారులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# జనసేన సభ్యత్వంలో తిరుపతిని మొదటి స్థానంలో నిలుపుతాం ఆరణి మదన్..



**తిరుపతి,నేటిధాత్రి:**జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కార్యాలయ ఆవరణలో ఆరణి మదన్ గురువారం ఉదయం ప్రారంభించారు. ఆరణి మదన్ తన సభ్యత్వాన్ని రెన్యూల్ చేసుకుని సభ్యత్వాన్ని ప్రారంభించారు. జనసేన క్రీయాశీలక సభ్యత్వ నమోదులో పార్టీ నాయకులు, వీరమహిళలు, సాదక్ లు కీలకంగా వ్యవహరించాలని ఆరణి మదన్ కోరారు. రెన్యూవల్స్ తోపాటు కొత్త సభ్యత్వంతో పార్టీని ప్రజలకు చేర్చాలని ఆయన సూచించారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు ఇంటింటికి తీసుకెళ్ళడంతోపాటు క్షేత్రస్థాయిలోని సమస్యలు తెలుసుకోవాలని ఆయన కోరారు. 2023లో నాలుగువేల నూట ఇరవై నాలుగు మంది సభ్యత్వం తిరుపతిలో ఉంటే 2025 నాటికి పదహారు వేల అరవై ఐదు మందికి చేరి రాయలసీమలో మొదటి స్థానంలో నిలిచిందని ఆయన వివరించారు. జెన్ జీ తరాన్ని పార్టీకి చేరువ చేసేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని ఆయన కోరారు. పార్టీ సభ్యత్వం తీసుకున్న ఉద్యమి కి ఐదు లక్షల భీమా సౌకర్యం పార్టీ కల్పించి వారి కుటుంభ సభ్యులకు భరోసా ఇస్తున్నదని ఆయన చెప్పారు. ఉద్యమి సహజ మృతికి లక్ష రూపాయలు, చిన్న ప్రమాదానికి యాభై వేలు, ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉంటే రెండు లక్షలు భీమా లభిస్తుందని ఆయన వివరించారు. పార్టీ నాయకత్వంలో కానీ, నామినేటర్ పదువల్లో ఇకపై సభ్యత్వం ఉన్న వారికే దక్కుతాయని ఆయన తెలిపారు. మార్చి పదవ తేదీ వరకు జరిగే సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలని జనసేనశ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతంలో ప్రదాత లు కూడా ఎంతో ముఖ్యమని ఉమ్మడి జనసేన అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్ అన్నారు. సభ్యత్వ నమోదులో తిరుపతిని మొదటి స్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు. జనసేన బలోపేతానికి రెన్యూవల్స్ తోపాటు కొత్త సభ్యత్వం ఎక్కువగా చేసేందుకు ప్రతి ఒక్కరు తోడ్పాటు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నగర అధ్యక్షులు రాజా రెడ్డి తదితరలు పాల్గొన్నారు.

# కొలువు దీరిన మున్సిపల్ పాలకమండలి

**పాలకవర్గానికి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే**



**కేసముద్రం,నేటిధాత్రి:**కేసముద్రం మున్సిపల్ కార్యాలయంలో బుధవారం మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భుక్య మురళి నాయక్ సమక్షంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్ పర్సన్ గా బానోత్ సునీత, వైస్ చైర్ పర్సన్ గా డాక్టర్ అల్లం రమ పదవి బాధ్యతలను స్వీకరించారు. తదుపరి నూతనంగా ఎన్నికైన పాలక వర్గానికి శాల్వతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ భుక్య మురళి నాయక్ముందుగా ఎమ్మెల్యే మురళి నాయక్ ని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస రావు మరియు వేదపండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలు ఆశీర్వదించి ఇచ్చిన ఈ విజయంతో నిరంతరం ప్రజా సేవలో ఉండాలని నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారికి కష్టాల్లో అండగా ఉంటూ వార్డు అభివృద్ధికి దోహదపడాలని సూచించారు.చైర్ పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్ లకు అభినందనలు తెలిపుతూ కేసముద్రం మున్సిపల్ అభివృద్ధికీ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్స్ అందరూ సమన్వయంతో పని చేసి పట్టణ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని, ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి , ఎంపీ పోరిక బలరాం నాయక్ ఎమ్మెల్యేగా తన సహాకరం ఎల్లప్పుడూ ఉంటుందని మురళి నాయక్ అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, ప్రజలు, మహిళలు, యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాధితులను బెదిరించిన సీఐపై చర్యలు తీసుకోవాలి:

**ప్రజా సంఘాలు**




**సుబేదారి,నేటిధాత్రి:**బాధితులను బెదిరిస్తున్న సుబేదారి సీఐ రంజిత్ కుమార్‌ను తక్షణమే సస్పెండ్ చేసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. న్యాయం కోరుతూ పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన వారిని పీడీ యాక్ట్ పెడతామని హెచ్చరించడం దుర్వినియోగమని వారు ఆరోపించారు.హైకోర్టు న్యాయవాది కలకోట మహేందర్, దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్, తెలంగాణ దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు సంగీ ఏలేందర్, ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ సంయుక్తంగా మాట్లాడారు.వారి వివరాల ప్రకారం, కాజీపేట మండలం హంటర్ రోడ్ శాయంపేటలోని సర్వే నెంబర్ 306/బి లో ఆడేపు రాజేష్ కుటుంబానికి చెందిన 564 గజాల భూమి అన్ని రకాల చట్టబద్ధ పత్రాలతో ఉన్నప్పటికీ, రిటైర్డ్ ఆర్డీవో సురేందర్ రెడ్డి ఆ భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నాడని ఆరోపించారు.ఈ విషయమై సుబేదారి సీఐ రంజిత్ కుమార్‌ను కలవడానికి పోలీస్ స్టేషన్‌కు వెళ్లగా, “మీకు ఈ భూమితో ఏం సంబంధం” అంటూ అమర్యాదగా ప్రవర్తించడమే కాకుండా, అక్కడి నుండి వెళ్లిపోవాలని హెచ్చరించాడని తెలిపారు. మరోసారి భూమి తమదని చెబితే పీడీ యాక్ట్ నమోదు చేస్తామని బాధితులను బెదిరించాడని పేర్కొన్నారు.ఈ ఘటనపై గురువారం బాధితుడు ఆడేపు రాజేష్ ప్రజాసంఘాల నాయకులతో కలిసి పోలీస్ కమిషనర్‌ను ఆధారాలతో కలిసి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. సీఐపై శాఖాపరమైన మరియు చట్టపరమైన చర్యలు తీసుకుని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.లేనిపక్షంలో దళిత, బీసీ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# టిడబ్ల్యూజేఎఫ్ 2026 మీడియా డైరీ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్,రామగుండం సిపి



**మంచిర్యాల,నేటిధాత్రి:**తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) ప్రతిష్టాత్మకంగా రూపొందించిన 2026 నూతన సంవత్సర మీడియా డైరీని గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,మంచిర్యాల డిసిపి ఏ.భాస్కర్ పాల్గొని డైరీని విడుదల చేశారు.ఈ సందర్భంగా ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు మిట్టపల్లి మధు, జిల్లా కార్యదర్శి సత్య గౌడ్ డైరీలో



పొందుపరిచిన విశేషాలను అధికారులకు వివరించారు.ప్రభుత్వ విభాగాలు,ప్రజాప్రతినిధులు, కీలక సంప్రదింపు వివరాలు, మీడియా రంగానికి అవసరమైన చట్టాలు, మార్గదర్శకాలు,క్యాలెండర్ సమాచారం వంటి అంశాలతో ఈ డైరీని సమగ్రంగా రూపొందించామని వారు తెలిపారు.సమాచార సంపదతో నిండిన ఈ మీడియా డైరీ జర్నలిస్టులకు మాత్రమే కాకుండా అన్ని వర్గాల ప్రజలకు కూడా ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని జిల్లా కలెక్టర్,రామగుండం సీపీ,డీసీపీలు పేర్కొన్నారు.మీడియా వృత్తిలో బాధ్యతాయుతమైన పాత్ర పోషిస్తున్న జర్నలిస్టుల సేవలను వారు ప్రశంసిస్తూ, ఫెడరేషన్ సభ్యులను అభినందించారు.అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఏఓ రాజేశ్వర్ రావు కు డైరీ ప్రతిని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడు కామెర వెంకటస్వామి తో పాటు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శానకొండ శ్రీనాథ్, మద్ది వేణుగోపాల్ గౌడ్, సభ్యులు సుమన్,మణిరాజ్, ప్రవీణ్,సతీష్,సురేందర్, సుధాకర్ పలువురు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# అసలు ఎవరు నకిలీ ఎవరు

## నగరంలో 'పేరుకే జర్నలిస్టు'ల హడావిడి పెరుగుతోంది




**నేటిధాత్రి, వరంగల్:**నగరంలో జర్నలిజం పేరుతో కొత్త ట్రెండ్ ప్రారంభమైనట్లు కనిపిస్తోంది. వార్తలు రాయడమే తెలియని కొందరు వ్యక్తులు ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్లు, కార్పొరేషన్ కార్యాలయాల వద్ద "రిపోర్టర్" అంటూ తిరుగుతూ హడావుడి సృష్టిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే వారు రాసిన ఒక్క వార్త కూడా ఎక్కడా కనిపించకపోవడం గమనార్హం.ఒకప్పుడు వార్త అంటే బాధ్యత, నిజనిర్ధారణ, పోటీ భావన. ఆధారాలతో సమాచారాన్ని సేకరించి ప్రజలకు నిజాలను అందించడం జర్నలిస్టుల కర్తవ్యంగా భావించబడేది. కానీ ప్రస్తుతం ఐడీ కార్డు ఉంటే చాలు అనే పరిస్థితి నెలకొన్నదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఫీల్డ్‌లోకి వెళ్లి వాస్తవాలను వెలికి తీయాల్సిన సమయంలో, కొందరు కేవలం "పేరుకే జర్నలిస్టులు"గా మారిపోతున్నారన్న ఆవేదన వ్యక్తమవుతోంది.


**నిజమైన జర్నలిస్టులు ఎవరు?**ప్రతిరోజూ ఫీల్డ్‌లో తిరిగి, ప్రజల సమస్యలను గుర్తించి, ఆధారాలతో వార్తలు సేకరించి, పత్రికా ప్రమాణాలకు అనుగుణంగా రిపోర్టులు తయారు చేసే వారే నిజమైన జర్నలిస్టులని సీనియర్ మీడియా వర్గాలు పేర్కొంటున్నాయి. సమాజ సమస్యలను వెలుగులోకి తీసుకురావడమే వారి ధ్యేయమని అంటున్నారు.ఇక మరోవైపు, ఒక్క వార్త కూడా రాయకుండా కేవలం పరిచయాలు పెంచుకోవడం, ప్రభావం చూపించడం కోసం జర్నలిస్టు ట్యాగ్ వినియోగించుకునే వారి సంఖ్య పెరుగుతోందన్న ఆరోపణలు ఉన్నాయి. కనీసం స్క్రోలింగ్ పెట్టే నైపుణ్యాలు లేకపోయినా "సీనియర్ జర్నలిస్టు"గా చెప్పుకోవడం ఆశ్చర్యానికి గురిచేస్తోందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

**అధికారులు గమనించాలి**ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్లలో నిజంగా "వార్తలు సేకరించే వారిని", కేవలం "హడావుడి చేసే వారిని" అధికారులు గుర్తించాల్సిన అవసరం ఉందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. జర్నలిజం వృత్తిని నిజాయితీగా నిర్వర్తించే వారికి మాత్రమే గుర్తింపు, యాక్సెస్, సమాచార సహకారం అందే విధంగా చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

**శిక్షణ అవసరం..**వార్తలు రాయడంలో అనుభవం లేని వారు తగిన శిక్షణ తీసుకుని వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సీనియర్ జర్నలిస్టులు సూచిస్తున్నారు. జర్నలిజం అంటే కేవలం కార్డు పెట్టుకొని, మైక్ పట్టుకోవడం కాదని, వాస్తవాల సేకరణ, భాషా ప్రావీణ్యం, ఎడిటింగ్ నైపుణ్యం, సామాజిక బాధ్యత, వార్తలు రాయడం ఇలా అన్ని అవసరమని పేర్కొంటున్నారు.ముగింపు జర్నలిజం ఒక బాధ్యతాయుతమైన వృత్తి. దీన్ని వ్యక్తిగత ప్రయోజనాల కోసం వినియోగించే ధోరణి తగ్గితేనే మీడియా విశ్వసనీయత పెరుగుతుంది. వార్తలు రాసి ప్రజల ముందుకు తీసుకువచ్చేవారే అసలు జర్నలిస్టులు. పేరుకే తిరిగేవారు కాదన్న అభిప్రాయం బలపడుతోంది.

# రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద పెరుగుతున్న "డాక్యుమెంట్ రైటర్లు"?

## కాపీ□పేస్ట్ పొరపాట్లతో లక్షలు నష్టపోతున్న ప్రజలు..!




**నేటిధాత్రి, వరంగల్:**నగరంలోని రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద డాక్యుమెంట్ రైటర్ల సంఖ్య రోజు రోజుకు పెరుగుతున్నప్పటికీ, వారి పనితీరుపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. "ఎవడు పడితే వాడు డాక్యుమెంట్ రైటర్ అవతారం ఎత్తుతున్నాడు" అంటూ బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అనుభవం, న్యాయపరమైన అవగాహన లేకుండానే కేవలం కాపీ□పేస్ట్ విధానంలో పత్రాలు తయారు చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొంతమంది జూనియర్ న్యాయవాదులు కూడా సీనియర్ న్యాయవాదులకు తెలియకుండా డాక్యుమెంట్ రైటర్లుగా వ్యవహరిస్తున్నారని సమాచారం. అయితే పత్రాలు సక్రమంగా సిద్ధం చేస్తున్నారా అంటే అనుమానాలే ఎక్కువగా వ్యక్తమవుతున్నాయి.ఇటీవల ఓ అపార్ట్మెంట్‌లో ఫ్లాట్ కొనుగోలు చేసి, రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకొని మరుసటి రోజు గృహప్రవేశం నిర్వహించుకోవాలని భావించిన కుటుంబానికి భారీ షాక్ తగిలింది. డాక్యుమెంట్‌లో తీవ్రమైన తప్పిదం ఉండటంతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఆగిపోయింది. ఇప్పటికే రూ.3 లక్షల చలానా చెల్లించిన తర్వాత లోపం బయటపడటంతో కార్యాలయ సిబ్బంది సైతం ఆశ్చర్యానికి గురయ్యారు.చలానా డబ్బులు వృథా కావడంతో పాటు గృహప్రవేశం కూడా వాయిదా పడింది. "ఏమైంది సారు?" అని ప్రశ్నిస్తే "రేపు మాపు చూస్తాం" అంటూ ఫోన్ ద్వారా నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు.'ఎవరు చేసే పని వాళ్లే చేయాలి. చేయడానికి ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించాలి" అని పలువురు అభిప్రాయపడుతున్నారు. సగం సగం తెలిసిన పరిజ్ఞానంతో కీలకమైన రిజిస్ట్రేషన్ పత్రాలు సిద్ధం చేయడం ప్రజలకు ప్రమాదకరమని న్యాయవర్గాలు సూచిస్తున్నాయి. సోషల్ మీడియాలో చురుకుగా మాట్లాడటం ఒకే కావొచ్చు కానీ, చట్టపరమైన పత్రాలు తయారు చేయడం అంత ఈజీ కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద డాక్యుమెంట్ రైటర్లపై పర్యవేక్షణ కఠినతరం చేయాలని, అనుభవం ఉన్నవారికే అనుమతి ఇవ్వాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే ఇలాంటి తప్పిదాలు కొనసాగి మరింత మంది ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# పలు వార్డులల్లో పర్యటించిన మున్సిపల్ చైర్ పర్సన్



**నర్సంపేట,నేటిధాత్రి:**నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు, 30వ వార్డు, 6వ వార్డుల కౌన్సిలర్లు బాణాల ప్రసన్న-శ్రీనివాస్, మాదాసి రవి, పున్నం నరసింహారెడ్డి,వైస్ చైర్మన్ గంధం నరేందర్ లతో కలిసి మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ గురువారం పర్యటించారు.ఈ సందర్భంగా ఆయా వార్డుల ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ మాట్లాడుతూ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు 22వ వార్డు, 30వ వార్డు తోపాటు 6వ వార్డులో పర్యటించి వార్డుల సమస్యలను తెలుసుకుంటూ వాటిని పరిష్కరించడం జరుగుతుందన్నారు.ఎండాకాలంలో



నీటి కొరత రాకుండా అవసరమైన దగ్గర బోర్లు వేయించడం జరుగుతుందని, అసంపూర్తిగా ఉన్న మురుగునీటి కాలువలను నిర్మించి వార్డులలో ఎలాంటి సమస్య లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు.సీసీ రోడ్ల నిర్మాణాలు చేసి పారిశుధ్య సమస్య లేకుండా నిరంతరం వార్డులలో మున్సిపల్ కార్మిక సిబ్బందితో పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఎస్సీ కమ్యూనిటీ హాల్ కు సంబంధించిన స్థలంలో ఎమ్మెల్యే మాధవరెడ్డి సహకారంతోటి మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణం త్వరలో చేయబట్టబోతున్నామని, అదేవిధంగా వార్డులకు అవసరమైన పనులను ముందుండి చేయించి వార్డుల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ తెలిపారు.ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ శ్యాంసుందర్, వార్డు ఆఫీసర్స్ చకిలం నాగరాజు, గుగులోతు శ్రీకాంత్, వేమా సూర్యనారాయణ, మున్సిపల్ జవాన్ దేగల కుమార్, బోడ మొగిలి, ఎలక్ట్రిషన్ డిపార్ట్మెంట్ గంట రామిరెడ్డి, వాటెన్ సెక్షన్ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్, వాటర్ లైన్మెన్ రంజిత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దపెల్లి శ్రీనివాస్, కోల చరణ్, కోల వెంకటేశ్వర్లు, మైబు పాషా, కొప్పు అశోక్, పోతిరెడ్డి నరసింహారెడ్డి, గడ్డం శ్రీనివాస్, ధోని చేరాలు, కుచన రాజు, కొప్పు రాజు, పోగుల ప్రభుదాస్, బాణాల రమేష్, తాండ్ర అశోక్, మడికొండ రంజిత్, బోడ సునీల్, అనపర్తి సతీష్, గడ్డం ప్రవీణ్, అగరపు సారయ్య, తదితరులు పాల్గొన్నారు

# జహీరాబాద్ మున్సిపాలిటీ చైర్మన్ కి శుభాకాంక్షలుతెలిపిన జేపీసీ నాయకులు.



**జహీరాబాద్,నేటిధాత్రి:**సంగారెడ్డి జిల్లా (జహీరాబాద్ నియోజకవర్గ ము) జహీరాబాద్ మున్సిపాలిటీకి నూతనంగా ఎన్నికైన చైర్మన్ మొహమ్మద్ యునుస్ కి మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన జహీరాబాద్ తాలూకా బీసీ జేఏసీ చైర్మన్ మరియు నాయకులు.ప్రజలు మీ నాయకత్వంపై ఉంచిన విశ్వాసానికి ఈ విజయమే నిదర్శనం అన్నారు. మీ మార్గదర్శకత్వంలో జహీరాబాద్ పట్టణం మరింత అభివృద్ధి చెందాలని, మౌలిక వసతులను మెరుగుపర్చుతూ, ఎన్నో అభివృద్ధి ,సంక్షేమ పథకాలతో ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని ఆకాంక్షిస్తున్నాము అన్నారు. విజయవంతంగా , పారదర్శకతతో, నిబద్ధతతో ప్రజలకు సేవ చేయాలని కోరుకుంటున్నాము.మీ భవిష్యత్తు కార్యాచరణను మరింత నిబద్ధతో ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో బేసి జేఏసీ జహీరాబాద్ చైర్మన్ డా.పెద్దగొల్ల నారాయణ. అధ్యక్షుడు కొండపురం నర్సిములు,ఉపాధ్యక్షులు శంకర్ సాగర్ ,మైనారిటీ యూత్ లీడర్ మొహమ్మద్ ఇమ్రాన్, భుడగజంగం యువ నాయకులు మాదినం శివ ప్రసాద్, వడ్డెర సంఘం యువ నాయకులు శేఖర్, జయ విజ్ఞాన భారతి సొసైటీ డైరెక్టర్లు బాలక్రిష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కోహిర్ నూతన మున్సిపల్ పాలకవర్గానికి సన్మానించినGIDC మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్




**జహీరాబాద్,నేటిధాత్రి:**జహీరాబాద్ పట్టణంలోని తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ గారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన కోహిర్ మున్సిపల్ చైర్మన్ ఎం అశోక్ హనన్ జావిద్ వైస్ చైర్మన్ వారి బృందం ఈ సందర్భంగాలో వారికి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా మొహమ్మద్ తన్వీర్ మాట్లాడుతూ కోహిర్ పట్టణ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా మౌలిక సదుపాయాల కల్పన లోను పట్టణ సుందరీకరణలో నూతన పాలకవర్గం ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో నాయకులు ముజఫర్ జమీల్ తదితరులు పాల్గొన్నారు,

# విగ్రహాప్రతిస్థాపనలో మాజీ మంత్రి, మేడ్చల్ ఎంఎల్ఏ చామకూర మల్లారెడ్డి

## మూడుచింతలపల్లి, ఎల్లంపేట్ మున్సిపాలిటీల్లో సుడిగాలి పర్యటన



**మేడ్చల్ , ,నేటి ధాత్రి:**విగ్రహా ప్రతిస్థాపనలు, దైవదర్శణాల్లో మాజీ మంత్రి, మేడ్చల్ ఎంఎల్ఏ చామకూర మల్లారెడ్డి బిజిబిజిగా గడుపుతున్నారు. మేడ్చల్ నియోజకవర్గం ముడుచింతలపల్లి మున్సిపాలిటీ కొల్తూరులో శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట, ఎల్లంపేట్ మున్సిపాలిటీ సోమారంలో శ్రీ పెద్దమ్మ తల్లి కళ్యాణమహోత్సవ కార్యక్రమంలో పాల్గోని అమ్మవారిని దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మూడుచింతలపల్లి మున్సిపాలిటీ చైర్మన్ జాము రవి, వైస్ చైర్మన్ శశిరేఖ, ఎల్లంపేట్ మునిసిపల్ మున్సిపల్ ఛైర్ పర్సన్ శ్రీదేవి, డీసీఎంస్ మాజీ వైస్ చైర్మన్ మధుకర్ రెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ భాస్కర్ యాదవ్, ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, నవీన్ రెడ్డి, దయానంద యాదవ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు

# జహీరాబాద్ మున్సిపాలిటీ చైర్మన్ కి శుభాకాంక్షలుతెలిపిన జేపీసీ నాయకులు



**జహీరాబాద్,నేటిధాత్రి:**సంగారెడ్డి జిల్లా (జహీరాబాద్ నియోజకవర్గ ము) జహీరాబాద్ మున్సిపాలిటీకి నూతనంగా ఎన్నికైన చైర్మన్ మొహమ్మద్ యునుస్ కి మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన జహీరాబాద్ తాలూకా బీసీ జేఏసీ చైర్మన్ మరియు నాయకులు.ప్రజలు మీ నాయకత్వంపై ఉంచిన విశ్వాసానికి ఈ విజయమే నిదర్శనం అన్నారు. మీ మార్గదర్శకత్వంలో జహీరాబాద్ పట్టణం మరింత అభివృద్ధి చెందాలని, మౌలిక వసతులను మెరుగుపర్చుతూ, ఎన్నో అభివృద్ధి ,సంక్షేమ పథకాలతో ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని ఆకాంక్షిస్తున్నాము అన్నారు. విజయవంతంగా , పారదర్శకతతో, నిబద్ధతతో ప్రజలకు సేవ చేయాలని కోరుకుంటున్నాము.మీ భవిష్యత్తు కార్యాచరణను మరింత నిబద్ధతో ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో బేసి జేఏసీ జహీరాబాద్ చైర్మన్ డా.పెద్దగొల్ల నారాయణ. అధ్యక్షుడు కొండపురం నర్సిములు,ఉపాధ్యక్షులు శంకర్ సాగర్ ,మైనారిటీ యూత్ లీడర్ మొహమ్మద్ ఇమ్రాన్, భుడగజంగం యువ నాయకులు మాదినం శివ ప్రసాద్, వడ్డెర సంఘం యువ నాయకులు శేఖర్, జయ విజ్ఞాన భారతి సొసైటీ డైరెక్టర్లు బాలక్రిష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# నేడు కోనాపురం శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం

## 12వ వార్షిక కళ్యాణ మహోత్సవ జాతర ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన గ్రామ పెద్దలు



**నర్సంపేట,నేటిధాత్రి:**వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలంలో ఎంతో ప్రాచుర్యం పొందిన కోనాపురం శ్రీ లక్ష్మీనరసింహస్వామి గుట్టపై నేడు శుక్రవారం 27 న కళ్యాణ మహోత్సవం జరగనుంది. కోనాపురం గ్రామంలోని గుట్టపై స్వయంభుగా వెలసిన శ్రీ బాల ఉగ్ర నరసింహస్వామి దేవాలయంలో ప్రతి సంవత్సరం కళ్యాణ మహోత్సవ జాతర ఉత్సవాలను గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహిస్తున్నారు.ఈ సంవత్సరం కూడా 12వ వార్షిక కళ్యాణ మహోత్సవం సందర్భంగా 27 ఫిబ్రవరి శుక్రవారం రాత్రి 8 గంటలకు ఈ కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు గ్రామ అర్చకులు కసివొజ్జల శివకృష్ణచార్యులు వెల్లడించారు. గురువారం గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ నాయకులు, గ్రామ యువకుల ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవ జాతర ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు.ఈ జాతర ఉత్సవాల్లో భాగంగా 27 ఫిబ్రవరి శుక్రవారం రోజు రాత్రి 8 గంటలకు స్వామివారి కళ్యాణం, 3 మార్చి మంగళవారం రోజున జాతర (ప్రభ బండ్లు), 7 మార్చి శనివారం రోజున స్వామి వారి రథోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నారు. స్వయంభుగా వెలిసిన శ్రీ బాల ఉగ్ర నరసింహ స్వామి, పాదాలు, పకృతి సాహసిద్ధంగా ఏర్పడిన కోనేరు మరెన్నో ప్రత్యేకలు కలిగిన ఈ దేవాలయాన్ని, జరగబోయే కళ్యాణ మహోత్సవాన్ని మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరై శ్రీ లక్ష్మీనరసింహస్వామి అనుగ్రహం పొందాలని ఆలయ అర్చకులు, గ్రామ పెద్దలు కోరారు.

# ఇందిరమ్మ ఇండ్లు పేదల ఆత్మగౌరానికి ప్రతీక

3వ వార్డ్ కౌన్సిలర్ ఎర్రవెల్లి అరుణ్ రావు



**భూపాలపల్లి,నేటిధాత్రి:** ఇందిరమ్మ ఇండ్లు పేదల ఆత్మగౌరానికి ప్రతీక అని భూపాలపల్లి మున్సిపాలిటీ 3వ వార్డ్ కౌన్సిలర్ ఎర్రవెల్లి అరుణ్ రావు అన్నారు సి.ఆర్ నగర్ బాంబుల గడ్డ హనుమాన్ నగర్ కాలనీలో లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకునేందుకు బుధవారం12 ఇందిరమ్మా ఇళ్లకు ముగ్గు పోయడం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఎర్రవెల్లి అరుణ్ రావు మాట్లాడుతూ పేదలకు సొంతిల్లు ఉండాలనేదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. అదేవిదంగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేందుకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఎంతో కృషి చేస్తున్నారని వారు అరుణ్ రావు అన్నారు. అదేవిధంగా గతంలో 15 ఇల్లు రాగా 12 ఇల్లు ప్లాస్టింగ్ కంప్లీట్ అయినయ్ కాగా ఇంకా 18 ఇండ్లు ముగ్గు పోయాల్సి ఉంది అని అదేవిధంగా భూపాలపల్లి నియోజకవర్గంకు ఇందిరమ్మ ఇల్లు అందించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకి, తుమ్మల నాగేశ్వరావుకి ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నానని వారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్,మోటశీ శ్రీను కార్యకర్తలు పాల్గొన్నారు.

# బలవుతున్న బాల్యం.....


**జహీరాబాద్,నేటిధాత్రి:** ఇప్పటికీ ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న సమస్యల్లో బాల కార్మిక వ్యవస్థ ఒకటి. 21వ శతాబ్దంలోనూ ఈ సమస్య ఇంకా అంతం కావడం లేదు. ఎందరో బాలల భవిష్యత్తు చిదిమేస్తున్న కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు అంతర్జాతీయ సమాజం కృషి చేస్తూనే ఉంది. అయినప్పటికీ పూర్తిస్థాయిలో ఫలితాలు సాధించడం లేదు. నేడు ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవం. ఈ సందర్భంగా నేటి తరంలో బాలకార్మిక వ్యవస్థ ఎలా ఉందో చూద్దాం..





**21 కోట్ల మంది..** కార్మికులుగా పనిచేసే 5 నుంచి 14 ఏళ్లలోపు పిల్లల్ని బాలకార్మికులుగా పరిగణిస్తారు. కొన్నిదేశాల్లో 17 ఏళ్లలోపు బాలల్ని కూడా కార్మికులుగానే భావిస్తారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా దాదాపు 21 కోట్ల మంది బాల కార్మికులుగా కొనసాగుతున్నారని ఐక్యరాజ్య సమితి అంచనా. పిల్లలు ఎవరైనా బాలకార్మికులుగా ఉన్నారంటే వారి ప్రాథమిక హక్కులకు భంగం కలిగినట్లే. పరిశ్రమలు, వ్యవసాయం, తయారీ, మైనింగ్, నిర్మాణ రంగం, సేవలు సహా అనేక రంగాల్లో బాలలు కార్మికులుగా పనిచేస్తున్నారు.

**కారణాలు..** పిల్లల తల్లిదండ్రుల పేదరికం, నిరుద్యోగం, నిరక్షరాస్యతల కారణంగానే బాలకార్మికులు పెరిగిపోతున్నారు. కనీస అవసరాలకు సరిపడా ఆదాయం దొరకని అనేక కుటుంబాలు తమ పిల్లల్ని పనుల్లో చేర్పిస్తున్నాయి. ప్రపంచంలో పావుశాతం జనాభా కఠిక దారిద్ర్యాన్ని అనుభవిస్తున్నారు. ఆఫ్రికా, అసియా, లాటిన్ అమెరికాల్లో పేదరికం కారణంగా పిల్లలు కార్మికులుగా మారాల్సి వస్తోంది. కొన్ని దేశాల్లో పిల్లలు విద్యనభ్యసించేందుకు అనువైన వసతులు లేకపోవడం కూడా ఒక కారణం. ప్రభుత్వాలు ఉచిత విద్య అందించకపోవడం, ప్రైవేటు విద్య ఖరీదు కావడంతో బాలలు చదువుకు దూరమై కార్మికులుగా పని చేస్తున్నారు. వెట్టిచాకిరి, సామాజిక అంశాలు సైతం ఇంద లి కారణమవుతున్నాయి. ఇక కొందరు పిల్లలు వంశపారంపర్యంగా వస్తున్న పనుల్లోనే కొనసాగుతున్నారు.



**బాల్యం ఛిద్రం..** బాల కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొందరు కనీసం ప్రాథమిక విద్య కూడా పొందకుండానే కార్మికులుగా మారుతున్నారు. వీరిలో పోషకార లోపం కారణంగా శారీరక ఎదుగుదల సరిగ్గా ఉండడం లేదు. అనేక మానసిక, శారీరక ఆరోగ్య సమస్యల్ని ఎదుర్కొంటున్నారు. యాజమాన్యాలు బాల కార్మికులతో ఎక్కువ పనిచేయిస్తూ, తక్కువ వేతనాలు ఇస్తున్నాయి. కొంతమంది బాలలు వారి సామర్థ్యానికి మించిన పనుల్ని చేయాల్సి వస్తోంది. ప్రమాణాలకు అనుగుణంగా లేని ప్రమాదకర పరిస్థితుల్లో సైతం బాలలు పనిచేస్తున్నారు. బాలకార్మికులు భౌతిక, లైంగిక దాడులను ఎదుర్కోవాల్సి వస్తోందని అనేక నివేదికలు వివరిస్తున్నాయి.

**భవిష్యత్ అంధకారం..** బాల కార్మికులుగా కొనసాగిన వారు భవిష్యత్లో ఉన్నతమైన జీవితాన్ని గడిపేందుకు అవకాశాలు తక్కువగా ఉంటాయి. వీరికి సరైన విద్య లేకపోవడంతో ఉపాధి అవకాశాలు తగ్గిపోతున్నాయి. పోటీతత్వం సమాజంలో అన్నిరకాలుగా నిండిన వెనుకబడిపోతున్నారు. పెద్దవారయ్యాక సరైన ఉపాధి దొరకని కారణంగా పలువురు నేరాలకు పాల్పడుతున్నారు. ఉపాధి మార్గాలు వెతుక్కునేందుకు సరైన మార్గదర్శనం, ఆర్థిక తోడ్పాటు లేకపోవడం, నైపుణ్యలేమి వంటి కారణాల వల్లే ఇలా మారుతున్నారు. ఇందుకు వ్యవస్థనే తప్పుబట్టాల్సి ఉంటుంది.



**నిర్మూలనకు మార్గం.. బాల కార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించాలంటే ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు కలిసి పనిచేయాలి. దీనికి అనుగుణమైన చట్టాలు రూపొందించాలి. బాలలతో పని చేయించుకునే యజమానులకు కఠిన శిక్షలు విధించాలి. బాలలందరికీ విద్య, పోషకాహారం అందేందుకు కృషి చేయాలి. ఈ పరిస్థితికి కారణమైన వ్యవస్థల్లో మార్పు తీసుకురావడం ద్వారానే ఇది సాధ్యం. పిల్లల్ని పనులు మాన్పించి, బడులలో చేర్పించినంత మాత్రాన సమస్య పరిష్కారం కాదు. వారి తల్లిదండ్రులు ఆర్థికంగా ఎదిగేందుకు సరైన అవకాశాల్ని కల్పించడం ద్వారా బాల కార్మికులు లేకుండా చూడొచ్చు. ఇలాంటి పిల్లలు చదువుకునేందుకు ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేసి, ఉచిత విద్య, భోజనం అందిచాలి. తల్లిదండ్రుల సంరక్షణ లేని వారికి ప్రత్యేక రక్షణ, వసతులు కల్పించాలి.**

**మన దేశంలో..** ప్రపంచంలో ఎక్కువ మంది బాలకార్మికులు ఉన్న దేశాల్లో భారత్ ముందు వరుసలో ఉంటుంది. మన దేశంలో దాదాపు కోటి వరకు బాల కార్మికులు ఉన్నట్లు అంచనా. ఈ వ్యవస్థ నిర్మూలనకు ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు ప్రయత్నిస్తున్నాయి. ఇందుకోసం కఠినమైన చట్టాల్ని అమలు చేస్తున్నాయి. అయినప్పటికీ బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించలేకపోతున్నాం. ప్రభుత్వ ఆధ్వర్యంలో జాతీయ బాలకార్మిక ప్రాజెక్టు అమలవుతోంది. దీనిలో భాగంగా పనుల్లో మగ్గుతున్న బాలల్ని గుర్తించి, వారికి సరైన ఆవాసం కల్పించి, విద్య అందిస్తారు. ప్రస్తుతం అమలు చేస్తున్న విద్యాహక్కు చట్టం సత్ఫలితాల్నిస్తోంది. ఏ కారణం చేతనైనా బాలలు బడి బయట ఉండరాదని, ప్రతి ఒక్కరికి నిర్బంధ ప్రాథమిక విద్య అందాలని ఈ చట్టం చెబుతోంది. బాల కార్మిక నిషేధ చట్టం ప్రకారం 14 ఏళ్లలోపు పిల్లల్ని పనుల్లో పెట్టుకోకూడదు. దీన్ని అతిక్రమించిన వారికి జైలు శిక్షలతోపాటు జరిమానాలు విధిస్తారు.

**యునిసెఫ్ కృషి..** అంతర్జాతీయంగా బాలల హక్కుల కోసం కృషి చేస్తున్న యునిసెఫ్ సంస్థ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు యత్నిస్తోంది. వివిధ దేశాలతో కలిసి ఈ సమస్య నివారణ కోసం చట్టాలు రూపొందించింది. 15 ఏళ్లలోపు పిల్లల్ని ఎక్కడా పనుల్లో చేర్చుకోకూడదని, 18 ఏళ్లలోపు లి వారిని కఠినమైన పనులకు వినియోగించకూడదని యు నిబంధనలు చెబుతున్నాయి. పిల్లలందరికీ కచ్చితంగా విద్య అందేలా చూస్తోంది. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు అవసరమైన చట్టాలను రూపొందించడంలో, ప్రాథమిక విద్య అందించడంలో యునిసెఫ్ కీలకపాత్ర పోషిస్తోంది.

# విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ....



**జహీరాబాద్,నేటిధాత్రి:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గ న్యాల్కల్ మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గ్రామ మామిడ్గి స్వయం పాలన దినోత్సవం ఘనంగా, విజయవంతంగా నిర్వహణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మామిడ్గిలో ఈ రోజు "స్వయం పాలన దినోత్సవం"ను ఎంతో ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో 10వ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్రను స్వీకరించి తరగతులను నిర్వహిస్తూ తమ నాయకత్వ లక్షణాలు, బాధ్యతాభావం మరియు క్రమశిక్షణను ప్రతిభావంతంగా ప్రదర్శించారు. కార్యక్రమం ఉదయం ప్రార్థనతో ప్రారంభమై, విద్యార్థుల సమన్వయంతో సజావుగా కొనసాగింది. విద్యార్థి–ఉపాధ్యాయులు వివిధ తరగతుల్లో పాఠాలను బోధిస్తూ పాఠశాల నిర్వహణలో చురుకుగా పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయురాలి స్థానాన్ని ఒక విద్యార్థి స్వీకరించి పాఠశాల కార్యకలాపాలను సమర్థవంతంగా సమన్వయం చేయడం విశేషంగా నిలిచింది. అదేవిధంగా కొంతమంది విద్యార్థులు కలెక్టర్, డీఈవో, ఎంఈవో పాత్రలను స్వీకరించి తమ బాధ్యతలను సమర్థంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి చంద్రకళ గారు మాట్లాడుతూ, "స్వయం పాలన దినోత్సవం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా, భవిష్యత్తులో నాయకులుగా ఎదగడానికి అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేస్తుంది" అని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల కృషిని, సమర్పణను అభినందిస్తూ వారి భవిష్యత్తు విజయాల కోసం ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మొహమ్మద్ సమియుద్దీన్, గోవిందు, బాలకృష్ణ, దేవరకొండ నాన్సీ, కృష్ణ, రాజేశం, కృష్ణవేణి, రశ్మీ తదితరులు పాల్గొని విద్యార్థులకు మార్గదర్శకత్వం అందించారు. విద్యార్థులు మరియు సిబ్బంది అందరూ ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. స్వయం పాలన దినోత్సవం విద్యార్థులకు స్ఫూర్తిదాయకమైన, మరిచిపోలేని అనుభవంగా నిలిచింది.

# ఎస్సీ, ఎస్టీ, బీసీ జేఏసీ ఆధ్వర్యంలో అమర వీరుడు సిరిసిగ లక్ష్మణ్ యాదవ్ 16వ వర్ధంతి ఘన నివాళులు



**జహీరాబాద్,నేటిధాత్రి:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గము, జహీరాబాద్ మండలం, హోతి (బి) గ్రామంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ జహీరాబాద్ తాలూకా జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ అమర వీరుడు, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలను అర్పించిన జహీరాబాద్ ముద్దుబిడ్డ సిరిసిగ లక్ష్మణ్ యాదవ్ 16వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి జహీరాబాద్ ఎస్సీ, ఎస్టీ, బీసీ జేఏసీ చైర్మన్ డాక్టర్. పెద్దగొల్ల నారాయణ హాజరై అమర వీరుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలు చిరస్మరణీయమని, వారి ఆశయాల సాధన కోసం సామాజిక న్యాయం దిశగా నిరంతరం పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల హక్కుల పరిరక్షణలో ఎప్పుడూ ముందుంటామని స్పష్టం చేశారు. రెండు సార్లు ప్రభుత్వాలు మారినప్పటికీ అమర వీరులు సిరిసిగ లక్ష్మణ్ యాదవ్ , మరియు న్యాలకల్ మండలం బసంత్‌పూర్ గ్రామానికి చెందిన ఈశాన్ రెడ్డి ల స్ఫూర్తి విగ్రహాలు ఇప్పటివరకు ఏర్పాటు చేయకపోవడం బాధకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణత్యాగం చేసిన అమరుల సేవలను స్మరించుకోవడం ప్రభుత్వాల బాధ్యత అని అన్నారు. ప్రస్తుతం ఏ ప్రభుత్వం అధికారం లో ఉన్న అమరుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలని కొండపురం నర్సిములు అన్నారు. హోతి (బి) గ్రామంలో సిరిసిగ లక్ష్మణ్ యాదవ్ విగ్రహం, అలాగే బసంత్‌పూర్ గ్రామంలో ఈశాన్ రెడ్డి ల విగ్రహం ఏర్పాటు చేసి, ప్రభుత్వం అధికారికంగా గౌరవించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ గౌరవ అధ్యక్షులు కొండపురం నర్సింలు ,ప్రధాన కార్యదర్శి శంకర్ సాగర్, విశ్వనాథ్ యాదవ్,మదినం శివ ప్రసాద్, వడ్డే శేఖర్, బీసీ మైనారిటీ లీడర్ మొహమ్మద్ ఇమ్రాన్, చెన్న బసవ, సంగారెడ్డి , బాలకృష్ణ, దశరథ్ ప్యార్లా, రాజ్ తుముకుంట, రాజీవ్ కుమార్, విజయ్ కుమార్, గొల్ల నర్సింలు ,తదితరులు పాల్గొని అమర వీరులకు ఘనంగా నివాళులు అర్పించారు.

# సూర్య భగవాన సేవ వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్సార్




**భూపాలపల్లి ,నేటిధాత్రి:** గురువారం రేగొండ మండలం కొడవటంచ గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో నిర్వహించిన సూర్య భగవాన వాహన సేవ ఊరేగింపు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈరోజు నుండి కొడవటంచ జాతర బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతున్నాయని తెలిపారు. జాతర మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరుగుతాయని, భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు. అనంతరం ఆర్య వైశ్యులు ఏర్పాటు చేసిన వాసవి ఆర్య వైశ్య నిత్యాన్న సత్రంను ప్రారంభించి భక్తులకు అన్నదానం సేవలు ప్రారంభించారు. తదుపరి రాయపల్లి గ్రామంలో బత్తిన అనిత కి చెందిన నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుతోజ్ కిష్టయ్య కొడవటంచ ఆలయ చైర్మన్ నాయినేని సంపత్ రావు మండల అధ్యక్షులు ఈప్పకాయల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్

విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి చేరాలి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.




**భూపాలపల్లి,నేటిధాత్రి:** విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని అమలు తీరును సమగ్రంగా పరిశీలించారు. వంటగది పరిశుభ్రత, ఆహార పదార్థాల నిల్వ విధానం, మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అనే అంశాలను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతను స్వయంగా తనిఖీ చేసి, అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. పోషకాహారం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు. వంట సిబ్బంది పరిశుభ్రతను పాటించడంతో పాటు, ఆహార పదార్థాలు తాజావిగా ఉండేలా చూడాలని, గడువు ముగిసిన పదార్థాలను వినియోగించొద్దని ఆదేశించారు. భోజనం బావుంది ప్రతి రోజు ఇలానే చేయాలని వంట సిబ్బందిని అభినందించారు..

పాఠశాలల్లో ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పోషకాహారం అందించడంతో పాటు, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని తరచుగా పరిశీలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేలా సమతుల ఆహారం అందించడం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. విద్యతో పాటు ఆరోగ్యం కూడా ముఖ్యమని, విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలని, విద్యార్థులు మంచి అలవాట్లు అలవరచుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. అనంతరం హాస్టల్ పరిసరాలను పరిశీలించిన కలెక్టర్, భద్రతా పరమైన చర్యలపై దృష్టి సారించాలని, సీసీ కెమెరాల ఏర్పాటు చేయడంతో పాటు, ప్రహరీ గోడ పైభాగంలో ఫెన్సింగ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు, పాఠశాల ప్రిన్సిపాల్ జీవరత్నం, పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి లో శ్రీ సత్యసాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత

ఉచిత క్యాన్సర్ వ్యాధి శిబిరం



**వనపర్తి,నేటిధాత్రి:** వనపర్తి జిల్లా కేంద్రంలో శ్రీ సత్య సాయి సేవ సంస్థ ఆధ్వర్యంలో గురువారం నాడు హైదరాబాద్ ఎం ఎన్ జె క్యాన్సర్ హాస్పిటల్ కో ఆర్డినేటర్ సి ఎస్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ వ్యాధి క్యాంపు నిర్వహించామని శ్రీ సత్య సాయి సేవ సంస్థ జిల్లా అధ్యక్షులు నరహరి పుల్లయ్య జర్నలిస్ట్ సంస్థ కన్వీనర్ రమేష్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క పేషెంట్ కు దాదాపు 7000 రూపాయలు టెస్టులు ఉచితంగా నిర్వహిస్తున్నామని వారు పేర్కొన్నారు . డాక్టర్ సుష్మ ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహిస్తున్నామని వారు పేర్కొన్నారు దాదాపు 150 మంది వరకు పేషెంట్లు వచ్చారని వారు తెలిపారు పేషెంట్లకు క్యాన్సర్ అని నిర్ధారణ తెలిస్తే అవసరం ఉంటే పేషెంట్ల ను ఉచితంగా హైదరాబాద్ ఎం ఎన్ జె క్యాన్సర్ హాస్పిటల్ కు డాక్టర్ రెఫర్ చేస్తున్నామని వారు తెలిపారు . అక్కడ పరీక్షలు చేసి ఉచితంగా మందులు ఇచ్చే ఏర్పాట్లు చేస్తున్నామని వారు పేర్కొన్నారు ప్రతి గురువారం శ్రీ సత్య సాయి సేవ సంస్థ మందిరంలో హోమియోపతి డాక్టర్ చే ప్రజలకు ఉచితంగా పరీక్షించి ఉచిత హోమియోపతి మందులు పంపిణీ చేస్తున్నామని వారు పేర్కొన్నారు విశ్వ జ్యోతి రాష్ట్ర కోఆర్డినేటర్ రామకృష్ణ శ్రీ సత్య సాయి మెడికల్ కోఆర్డినేటర్ భాస్కర్ రావు శ్రీ సత్య సాయి సేవాదళ్ పాండురంగయ్య కోఆర్డినేటర్ శ్రీరామ్ రెడ్డి శ్రీ సత్య సాయి సేవ దళ్ భక్తులు పేషెంట్లకు సహకరిస్తున్నారు ఈ మేరకు పేషెంట్లు శ్రీ సత్యసాయి సేవా సంస్థకు ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు

## యూనివర్సిటీ ఆర్ట్స్ & సైన్స్ కాలేజీ, అలుమ్నీ వ్యవహారాల సమన్వయకర్తగా డా. టి. నాగయ్య నియామకం



**హనమకొండ,డ్రైవ్:** యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల గణితశాఖాధిపతి డా. టి. నాగయ్యను ఆర్ట్స్ కళాశాల అలుమ్నీ వ్యవహారాల సమన్వయకర్తగా కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్. జ్యోతి నియమించారు. శతాబ్ది వేడుకల దిశగా అడుగులు వేస్తున్న ఈ ప్రతిష్టాత్మక కళాశాల అలుమ్నీ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ నియామకం చేపట్టినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. 1927లో సుబేదారి, హనమకొండలో స్థాపించబడిన యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల దేశంలో ప్రముఖ వారసత్వ విద్యాసంస్థల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. త్వరలో శతాబ్ది (100 సంవత్సరాల) మహోత్సవాలను జరుపుకోనున్న నేపథ్యంలో పూర్వ విద్యార్థుల భాగస్వామ్యాన్ని విస్తరించడం, సంస్థ అభివృద్ధి కార్యక్రమాల్లో అలుమ్నీ సహకారాన్ని పెంపొందించడం కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించబడుతోంది. వీరిని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రెహమాన్ మరియు ఏ ఆర్ శ్రీలత అభినందించారు.

## సేవలందించిన కానిస్టేబుళ్లకు ప్రశంసా పత్రాలు నగదు బహుమతి అందించిన జిల్లా ఎస్పీ



**సిరిసిల్లటౌన్,నేటిధాత్రి:** సిరిసిల్ల పట్టణ కేంద్రంలోని విధి నిర్వహణలో అప్రమత్తతతో అమూల్యమైన ప్రాణాలను కాపాడిన కానిస్టేబుళ్లు గంగరాజు, అనిల్‌లను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అభినందించి వారికి ప్రశంస పత్రాలు, నగదు బహుమతులు అందజేశారు. ఇటీవల వేములవాడ తిప్పపూర్ బస్టాండ్ వద్ద అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తికి సీపీఆర్ (జూ=) నిర్వహించి ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్ గంగరాజును, అలాగే సిరిసిల్ల మానేరు వాగులో దూకి ఆత్మహత్యకు ప్రయత్నించిన వ్యక్తిని ధైర్యసాహసాలతో రక్షించిన కానిస్టేబుళ్లు గంగరాజు, అనిల్‌లను ప్రత్యేకంగా అభినందించారు. ప్రాణాపాయం లెక్కచేయకుండా సమయస్ఫూర్తితో స్పందించి ప్రాణరక్షణ చేసినందుకు వారికి ప్రశంసాపత్రాలు, నగదు బహుమతులు అందజేసి సత్కరించారు. ప్రజల ప్రాణరక్షణే పోలీస్ శాఖ ప్రధాన ధ్యేయమని, ఇదే సేవాభావంతో ప్రతి ఒక్కరూ విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ సూచించారు. అంతేకాకుండా జిల్లా పోలీస్ వారు కూడా అభినందించారు.

# డయాబెటిస్ ఉన్నవారికి అద్భుతంగా పనిచేసే మూలికలు..



మారిన జీవనవిధానం, ఆహారపు అలవాట్ల కారణంగా తలెత్తే దీర్ఘకాలిక అనారోగ్య సమస్యల్లో డయాబెటిస్ కూడా ఒకటి. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా అందరూ ఈ సమస్య బారిన పడుతున్నారు. డయాబెటిస్ బారిన పడితే జీవితాంతం మందులు మింగాల్సిందే. అంతేకాకుండా రక్తంలో చక్కెర స్థాయిలు అధికంగా ఉండడం వల్ల శరీరంలో ఇతర అవయవాల ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది. కనుక డయాబెటిస్ ను ఎల్లప్పుడూ అదుపులో ఉంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కొన్ని రకాల మూలికలను వాడడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను సహజంగా అదుపులో ఉంచుకోవచ్చని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. వీటిని తీసుకోవడం వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీ మెరుగుపడడంతో పాటు తీపి తినాలన్న కోరిక కూడా తగ్గుతుందని వారు చెబుతున్నారు. అంతేకాకుండా ఈ మూలికలను తీసుకోవడం వల్ల అడాప్టోజెన్ ఒత్తిడి తగ్గడంతో పాటు జీవక్రియ కూడా మెరుగుపడుతుందని నిపుణులు చెబుతున్నారు. రక్తంలో చక్కెర స్థాయిలను సహజంగా అదుపులో ఉంచే మూలికలు ఏమిటో.. ఇప్పుడు తెలుసుకుందాం. బ్లడ్ షుగర్ మానిటర్స్

### మెంతులు, దాల్చిన చెక్క..

రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడంలో మెంతులు మనకు ఎంతో సహాయపడతాయి. వీటిలో కరిగే ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది చక్కెర శోషణను నెమ్మదిస్తుంది. మెంతులను తీసుకోవడం వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీతో పాటు ఫాస్టింగ్ గ్లూకోజ్ స్థాయిలు, శరీర జీవక్రియ కూడా మెరుగుపడుతుంది. క్రమం తప్పకుండా మెంతి నీటిని తీసుకోవడం, మెంతులను నానబెట్టి తీసుకోవడం, వంటల్లో మెంతులను వాడడం వల్ల టైప్ 2 డయాబెటిస్ అదుపులో ఉంటుంది. రోజూ అర టీ స్పూన్ దాల్చిన చెక్క పొడిని తీసుకోవడం వల్ల ఇన్సులిన్ సామర్థ్యం పెరుగుతుంది. భోజనం తరువాత వచ్చే గ్లూకోజ్ స్పైక్స్ తగ్గుతాయి. ఓట్ మీల్, స్మూతీ, మసాలా టీ వంటి వాటితో దాల్చినచెక్క పొడిని కలిపి తీసుకోవడం వల్ల రుచిగా ఉండడంతో పాటు రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. అయితే దాల్చిన చెక్క ప్రతికూల ప్రభావాలను కూడా చూపిస్తుంది కనుక దీనిని తక్కువ మోతాదులో తీసుకోవడం చాలా అవసరం.

### పొడపత్రి, కాకరకాయ..

అలాగే మధునాశిని అని పిలువబడే మూలికను తీసుకోవడం వల్ల తీపి తినాలనే కోరిక తగ్గుతుంది. దీనిని పొడపత్రి అని కూడా పిలుస్తారు. ఈ మొక్క ఆకులను నమలడం లేదా టీ లో వేసి తీసుకోవడం వల్ల చక్కెర శోషణ తగ్గుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో కాకరకాయ కూడా మనకు సహాయపడుతుంది. పరగడుపున కాకరకాయ జ్యూస్ తాగడం వల్ల డయాబెటిస్ అదుపులో ఉంటుంది. తులసి ఆకులను నేరుగా నమలడం లేదా కషాయం చేసి తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్తాయిలు సమతుల్యంగా ఉంటాయి. తులసి ఆకులను తీసుకోవడం వల్ల ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. కాలేయ పనితీరు మెరుగుపడుతుంది. కార్టిసాల్ స్థాయిలు కూడా అదుపులో ఉంటాయి. అలోవెరా జ్యూస్ ను తాగడం వల్ల ఫాస్టింగ్ గ్లూకోజ్ స్థాయిలు తగ్గుతాయి. పేగుల ఆరోగ్యం మెరుగుపడుతుంది. జ్యూస్ మాత్రమే కాకుండా అలోవెరా సప్లిమెంట్స్ ను తీసుకోవడం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది.

### జాగ్రత్తలు తప్పనిసరి..

మనుపసుపు అనే మూలిక కూడా రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించే శక్తివంతమైన బయోయాక్టివ్ సమ్మేళనాలను కలిగి ఉంటుంది. దీనిని దారుహరిద్ర అని కూడా పిలుస్తారు. దీనిని తీసుకోవడం వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీ మెరుగుపడుతుంది. వేపను తీసుకోవడం వల్ల కూడా రక్తంలో చక్కెర స్థాయిలు సహజంగా తగ్గుతాయి. వేపను తీసుకోవడం వల్ల ఇన్సులిన్ గ్రాహక శక్తి పెరుగుతుంది. ఈ విధమైన మూలికలను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. అయితే ఈ మూలికలను తీసుకునే విషయంలో జాగ్రత్త అవసరమని నిపుణులు తెలియజేస్తున్నారు. ఈ మూలికలను తీసుకోవడం నెమ్మదిగా ప్రారంభించాలి. మొదటగా ఒక్క మూలికను మాత్రమే తీసుకోవాలి. మన సౌలభ్యాన్ని దృష్టిలో పెట్టుకుని తాజాగా, పొడిగా లేదా టీ రూపంలో తీసుకోవాలి. వేప, కాకర వంటి వాటిని పరగడుపున తీసుకోవడం వల్ల మంచి ఫలితాలను చూడవచ్చు. డయాబెటిస్ కు ముందు నుండే మందులు వాడే వారు ఈ మూలికలను తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిది. సమతుల్య ఆహారాన్ని తీసుకుంటూ, రోజూ వ్యాయామం చేస్తూ ఈ మూలికలను తీసుకోవడం వల్ల మరిన్ని మంచి ఫలితాలను చూడవచ్చు.

# వెల్లుల్లి రెబ్బలను ఇలా తయారు చేసి తాగండి



వెల్లుల్లిపాయలను మనం రోజూ వంటల్లో వేస్తుంటాం. వీటి వల్ల వంటకాలకు చక్కని రుచి, వాసన వస్తాయి. వెల్లుల్లి వంటకాలకు రుచిని అందించడమే కాదు, మనకు ఆరోగ్య ప్రయోజనాలను కూడా ఇస్తుంది. అందుకనే రోజూ ఉదయం 2 పచ్చి వెల్లుల్లి రెబ్బలను తినాలని చెబుతుంటారు. అయితే వెల్లుల్లి ఘాటుగా ఉంటుంది కనుక దాన్ని తినడం చాలా మందికి కష్టంగా ఉంటుంది. కానీ వెల్లుల్లి రెబ్బలను నీటిలో వేసి మరిగించి డికాషన్‌లా తయారు చేసి తాగవచ్చు. ఇందులోనే అవసరం అనుకుంటే రుచి కోసం కాస్త తేనె కలిపి తాగవచ్చు. ఈ వెల్లుల్లి రెబ్బల టీని రోజుకు ఒక కప్పు మోతాదులో తాగాలి. దీన్ని తాగడం వల్ల అనేక లాభాలు కలుగుతాయి. మనకు కలిగే పలు వ్యాధులను నయం చేయడంలో వెల్లుల్లి ఎంతగానో పనిచేస్తుంది.

# సపోటా పండ్లలో అనేక పోషకాలు



ఆరోగ్యంగా ఉండాలంటే పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలని వైద్యులు చెబుతుంటారు. అందులో భాగంగానే మనకు ఏడాది పొడవునా లభించే పండ్లతోపాటు సీజన్లను బట్టి లభించే పండ్లు కూడా మార్కెట్‌లో అందుబాటులో ఉంటాయి. అయితే కొన్ని రకాల పండ్లను చాలా మంది తినేందుకు అంతగా ఇష్టపడరు. అలాంటి పండ్లలో సపోటా పండ్లు కూడా ఒకటి. ఇవి తియ్యగా ఉన్నప్పటికీ చాలా మంది వీటిని తినరు. కానీ సపోటా పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలను పొందవచ్చు. సపోటా పండ్లలో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. 100 గ్రాముల సపోటా పండ్లను తింటే సుమారుగా 140 క్యాలరీల శక్తి లభిస్తుంది. పిండి పదార్థాలు 34 గ్రాములు, చక్కెరలు 15 గ్రాములు, ఫైబర్ 9 గ్రాములు, ప్రోటీన్లు 1 గ్రాము, కొవ్వులు 2 గ్రాములు లభిస్తాయి.

# మన వంటల్లో చింతకాయలను ఉపయోగిస్తే ఎక్కువ మేలు

చింత పండను మనం వంటల్లో ఉపయోగిస్తూనే ఉంటాం. పప్పు, చారు, సాంబార్ వంటి వంటలతోపాటు పులిహోర, స్వీట్లు, పులసు వంటి వంటల్లోనూ చింత పండును వేస్తుంటారు. ఇది చాలా పుల్లగా ఉంటుంది కనుక వంటల్లో వేసి పులుపు కోసం ఉపయోగిస్తుంటారు. చింత పండును వేస్తే వంటలకు చక్కని రుచి వస్తుంది. అయితే మీకు తెలుసా..? చింత పండు కన్నా చింత కాయల్లోనే అధిక ఔషధ గుణాలు ఉంటాయని ఆయుర్వేదం చెబుతోంది. మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు చింతకాయల్లో ఉంటాయి. చింతపండు కన్నా చింతకాయలను ఉపయోగిస్తేనే ఎక్కువ మేలు జరుగుతుందని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. చింత కాయలను నేరుగా తినలేరు. కానీ వీటిని వంటల్లో ఉపయోగించవచ్చు. వీటితో పచ్చడి, సూప్. కూరలు, పులిహోర వంటివి చేసి తినవచ్చు. దీంతో పలు ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.

### అధికంగా విటమిన్ సి..

చింతపండులో కన్నా చింతకాయల్లోనే విటమిన్ సి అధిక మొత్తంలో ఉంటుంది. అందువల్ల చింత పండు కాస్త తియ్యగా ఉన్నట్లు అనిపిస్తుంది. కానీ కాయ మాత్రం చాలా పుల్లగా ఉంటుంది. అందుకు అందులో ఉండే విటమిన్ సి నే కారణం అని చెప్పవచ్చు. విటమిన్ సి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌లా పనిచేస్తుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తుంది. చర్మం ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. మనం తిన్న ఆహారంలో ఉండే ఐరన్‌ను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. దీంతో రక్తం తయారవుతుంది. రక్తహీనత తగ్గుతుంది. మహిళలకు చింతకాయలు ఎంతగానో మేలు చేస్తాయి. అందుకనే గర్భంతో ఉన్న మహిళలను చింతకాయలు తినాలని చెబుతుంటారు. వారికి కూడా
ఆ సమయంలో పుల్లగా ఏమైనా తినాలని అనిపిస్తుంది. అందువల్ల
ఆ సమయంలో చింతకాయలను తింటే మేలు జరుగుతుంది.

### మలబద్దకానికి చెక్..

చింతకాయలను తింటే ఫైబర్ అధికంగా లభిస్తుంది. చింత పండులో ఇది తక్కువగా ఉంటుంది. చింతకాయలను తింటే పేగుల్లో మలం సులభంగా కదులుతుంది. దీంతో మలబద్దకం తగ్గిపోతుంది. చింతకాయల్లో కార్మినేటివ్ గుణాలు ఉంటాయి. ఇవి గ్యాస్, పొట్ట ఉబ్బరాన్ని తగ్గిస్తాయి. చింతకాయలు సహజసిద్ధమైన లాక్సేటివ్‌గా కూడా పనిచేస్తాయి. ఎంతటి తీవ్ర మలబద్దకాన్ని అయినా సరే తగ్గిస్తాయి. ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తాయి. చింతకాయల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా చింత పండు కన్నా ఆకుపచ్చ రంగులో ఉండే కాయల్లోనే అధికంగా యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. కాయ పండుగా మారే కొద్దీ అందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్ల శాతం తగ్గుతుంది. చింతకాయల్లో ఉండే ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ సమ్మేళనాలు యాంటీ ఆక్సిడెంట్ల మాదిరిగా పనిచేస్తాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడి తగ్గేలా చేస్తాయి. దీంతో గుండె పోటు, క్యాన్సర్ వంటి వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

### వాపులు, నొప్పులకు..

చింతకాయల్లో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు కూడా ఉంటాయి. ఇవి శరీరంలోని వాపులను తగ్గిస్తాయి. నొప్పుల నుంచి ఉపశమనం లభించేలా చేస్తాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. చింతకాయల్లో ఉండే సమ్మేళనాలు షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తాయని సైంటిస్టుల అధ్యయనాల్లో తేలింది. ఈ కాయల్లో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు షుగర్‌ను నియంత్రిస్తాయి. అందువల్ల డయాబెటిస్
ఉన్నవారికి మేలు జరుగుతుంది. ఈ కాయల్లో యాంటీ మైక్రోబియల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. అందువల్ల వీటిని తింటే ఇన్ఫెక్షన్లు తగ్గిపోతాయి. చింతకాయల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు లివర్‌ను సంరక్షిస్తాయి. ఈ కాయల్లో ప్రొ సయనైడిన్స్ అధికంగా ఉంటాయి. ఇవి లివర్‌లో ఉండే వ్యర్థాలను బయటకు పంపి లివర్‌ను క్లీన్ చేస్తాయి. దీంతో లివర్ పనితీరు మెరుగు పడుతుంది. ఇలా చింతకాయలను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. అయితే కొందరికి ఈ కాయలను తింటే గ్యాస్ సమస్య రావచ్చు. అలాంటి వారు చింతకాయలకు దూరంగా ఉండాలి.

# కలిపి తీసుకుంటే కష్టమే!



మాంసాహారం, పాలు ఒకేసారి తీసుకోవద్దని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. ఆయుర్వేదం ప్రకారం మాంసాహారం-పాలను 'విరుద్ధ ఆహారం'గా పిలుస్తారట. అందుకే, ఈ రెండిటినీ కలిపి తీసుకుంటే లేనిపోని ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉన్నదని హెచ్చరిస్తున్నారు. ఇందుకు కారణాలు చెబుతూ.. మాంసం వేడిచేసే గుణాన్ని కలిగి ఉంటుంది. పాలు చలువ చేస్తాయి. కాబట్టి, ఈ రెండూ కలిపి తీసుకున్నప్పుడు జీర్ణ ప్రక్రియలో అసమతుల్యత ఏర్పడుతుందని హెచ్చరిస్తున్నారు. అంతేకాకుండా.. పాలు, మాంసంలో ప్రొటీన్స్, పోషకాలు రెండూ అధిక మొత్తంలో ఉంటాయి. కాబట్టి, ఈ రెండిటినీ కలిపి తీసుకోవడం వల్ల.. జీర్ణక్రియపై ప్రతికూల ప్రభావం చూపుతుందట. కడుపు ఉబ్బరం, అజీర్ణం, కడుపు నొప్పి, వికారం లాంటి సమస్యలు ఎదురవుతాయని అంటున్నారు. కొందరిలో గుండెల్లో మంట కూడా వస్తుందట. కాబట్టి, మాంసాహారం తిన్న తర్వాత కనీసం 2 నుంచి 3 గంటల విరామం ఇచ్చిన తర్వాతే పాలు తాగడం మంచిదని సలహా ఇస్తున్నారు. ఇక చేపలు తిన్న తర్వాత పాలు తాగితే.. తీవ్రమైన అలర్జీలు వచ్చే అవకాశం ఉందని అంటున్నారు.

# ఓట్స్ ను రోజూ తింటే కలిగే అద్భుతమైన లాభాలు ఇవే.. మిస్ చేసుకోకుండా తినండి..!

మన ఆరోగ్యానికి మేలు చేసే తృణ ధాన్యాలల్లో ఓట్స్ కూడా ఒకటి. వీటిలో బీటా గ్లూకాన్ అని పిలువబడే కరిగే ఫైబర్ తో పాటు అవెనాంత్రామైడ్స్ అని పిలువబడే యాంటీ ఆక్సిడెంట్లు కూడా అధికంగా ఉంటాయి. ఓట్స్ ను తీసుకోవడం వల్ల మన ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో, షుగర్ ను అదుపులో ఉంచడంలో, బరువును తగ్గించడంలో, జీర్ణశక్తిని మెరుగుపరచడంలో ఇలా అనేక రకాలుగా ఓట్స్ మనకు సహాయపడతాయి. వీటిని తరచూ ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల మనం అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ఓట్స్ ను ఆహారంగా తీసుకోవడం వల్ల మనకు కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.




### కొలెస్ట్రాల్ తగ్గేందుకు..

ఓట్స్ ను తీసుకోవడం వల్ల వీటిలో ఉండే ఫైబర్ పేగుల్లో ఉండే కొలెస్ట్రాల్ ను బంధిస్తుంది. తద్వారా శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. వీటిని తరచూ తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ దాదాపు 5 నుండి 10 శాతం వరకు తగ్గుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఓట్స్ ను తీసుకోవడం వల్ల కార్బొహైడ్రేట్స్ రక్తంలోకి నెమ్మదిగా ప్రవేశిస్తాయి. దీంతో రక్తంలో చక్కెర స్థాయిలు వెంటనే పెరగకుండా ఉంటాయి. టైప్ 2 డయాబెటిస్ తో బాధపడే వారు ఓట్స్ ను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిల్లో హెచ్చు తగ్గులు రాకుండా ఉంటాయి. అలాగే ఓట్స్ ను ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల దీనిలో ఉండే ఫైబర్ ధమనుల ఆరోగ్యానికి మద్దతును ఇస్తుంది. దీంతో సిస్టోలిక్ బిపి అదుపులో ఉంటుంది. ఓట్స్ ను 8 వారాల పాటు తీసుకోవడం వల్ల సిస్టోలిక్ బీపీ 2 నుండి 3 ఎమ్ఎమ్ హెచ్‌జి వరకు తగ్గుతుందని వైద్యులు చెబుతున్నారు.

### బరువు తగ్గాలంటే..

అధిక రక్తపోటుతో బాధపడే వారు ఓట్స్ ను రోజూ తీసుకోవడం వల్ల మంచి ఫలితాలను చూడవచ్చు. ఓట్స్ లో ఫైబర్ అధికంగా ఉంటుంది కనుక వీటిని తీసుకోవడం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. ఆకలి త్వరగా వేయకుండా ఉంటుంది. దీంతో మనం క్యాలరీలను తక్కువగా తీసుకుంటాం. తద్వారా శరీర బరువు అదుపులో ఉంటుంది. ఓట్స్ ను తీసుకోవడం వల్ల పేగులో మంచి బ్యాక్టీరియా శాతం పెరుగుతుంది. మలబద్దకం సమస్య తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఓట్స్ లో మెగ్నీషియం, ఐరన్, ఫాస్పరస్, జింక్ వంటి పోషకాలు ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల శరీర రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఎముకల ఆరోగ్యం మెరుగుపడుతుంది. శరీరానికి కావల్సిన శక్తి లభిస్తుంది. ఇలా అనేక రకాలుగా ఓట్స్ మన ఆరోగ్యానికి మేలు చేస్తాయని వీటిని తీసుకోవడం వల్ల మనం అనారోగ్య సమస్యల బారిన పడే అవకాశాలు తక్కువగా ఉంటాయని వైద్యులు తెలియజేస్తున్నారు. విటమిన్ సప్లిమెంట్లు

# షుగర్, అధిక బరువు సమస్యలతో బాధపడుతున్నారా..? అయితే ఫైబర్ అధికంగా ఉండే ఈ ఆహారాలను తీసుకోండి..!

డయాబెటిస్ తో బాధపడే వారు ఆహార విషయంలో జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం. వారు తీసుకునే ఆహారం రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచేలా, శరీరానికి శక్తిని, పోషకాలను అందించేదిగా ఉండాలి. రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉండాలంటే ఎక్కువగా ఫైబర్ ఉండే ఆహారాలను తీసుకోవాలి. ఫైబర్ ఉండే ఆహారాలను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచవచ్చు. ప్రాసెస్ చేసిన ఆహారాల లాగా కాకుండా ఫైబర్ రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరగకుండా అడ్డుకుంటుంది. గ్లూకోజ్ శోషణ నెమ్మదించేలా చేస్తుంది. ఇక ఫైబర్ లో కూడా కరిగే ఫైబర్, కరగని ఫైబర్ రెండు రకాలు ఉన్నాయి. డయాబెటిస్ ఉన్న వారు రోజుకు 22 నుండి 35 గ్రాముల ఫైబర్ ను తీసుకోవాలని వైద్యులు చెబుతున్నారు. ఫైబర్ ను తీసుకోవడం వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీ మెరుగుపడుతుంది, శరీర బరువు కూడా అదుపులో ఉంటుంది. డయాబెటిస్ ఉన్నవారు తీసుకోదగిన ఫైబర్ అధికంగా ఉండే ఆహారాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

### అవకాడో, బెర్రీ పండ్లు..

డయాబెటిస్ తో బాధపడే వారు అవకాడోను తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. దాదాపు 100గ్రాముల అవకాడోలో 6.7 గ్రాముల ఫైబర్ ఉంటుంది. ఫైబర్ తో పాటు అవకాడోలో ఆరోగ్యకరమైన మోనోశాచురేటెడ్ కొవ్వులు కూడా ఉంటాయి. ఈ కొవ్వులు ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచడంలో, గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలో ఎంతో సహాయపడతాయి. మధుమేహంతో బాధపడే వారికి అవకాడో ఒక మంచి పండు అని చెప్పవచ్చు. స్ట్రాబెర్రీ, బ్లూబెర్రీ వంటి పండ్లల్లో చక్కెరలు తక్కువగా ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. 100గ్రాముల రాస్ప్‌బెర్రీల్లో 6.5 గ్రాముల ఫైబర్ ఉంటుంది. వీటిని



తీసుకోవడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరగడంతో పాటు రక్తంలో చక్కెర స్థాయిలు కూడా అదుపులో ఉంటాయి. అదేవిధంగా పియర్స్ ను తీసుకోవడం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. వీటిని తొక్కతో తీసుకోవడం వల్ల మనం మరిన్ని ప్రయోజనాలను పొందవచ్చు. మధ్యస్థంగా ఉండే ఒక పియర్ పండును తినడం వల్ల దాదాపు 6 గ్రాముల ఫైబర్ లభిస్తుంది. మధుమేహ నిర్వహణకు ఈ పండు ఎంతో సహాయపడుతుందని వైద్యులు చెబుతున్నారు.

### బ్రోకలీ, పచ్చి బఠానీలు..

ఇక డయాబెటిస్ తో బాధపడే వారు బ్రోకలీని కూడా తీసుకోవచ్చు. ఒక కప్పు బ్రోకలీలో 2.2 గ్రాముల ఫైబర్ ఉంటుంది. దీనిలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు కూడా అధికంగా ఉంటాయి. క్యాలరీలు తక్కువగా ఉంటాయి. కనుక బ్రోకలీని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఉంటాయి, శరీరానికి కావల్సిన పోషకాలు లభిస్తాయి. పచ్చిబఠాణీల్లో కూడా ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఒక కప్పు పచ్చిబఠాణీలలో దాదాపు 8.8 గ్రాముల ఫైబర్ ఉంటుంది. కనుక భోజనంలో వీటిని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా ఉంటాయి. అదే విధంగా డయాబెటిస్ ఉన్న వారు ఓట్స్ ను, బార్లీని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. వీటిలో కరిగే ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది గ్లూకోజ్ శోషణను, కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఒక కప్పు ఉడికించిన బార్లీలో 6 గ్రాములు, అరకప్పు ఓట్స్ లో 4 గ్రాముల ఫైబర్ ఉంటుంది. డయాబెటిస్ తో బాధపడే వారు ఈ ఆహారాలను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరగకుండా ఉంటాయి. చక్కెర స్థాయిలల్లో వచ్చే హెచ్చుతగ్గులు రాకుండా నివారించవచ్చు. ఈ ఆహారాలను తీసుకోవడం వల్ల శరీరానికి కావల్సిన పోషకాలు లభిస్తాయి. జీర్ణవ్యవస్థ ఆరోగ్యంతో పాటు మొత్తం శరీర ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని వైద్యులు తెలియజేస్తున్నారు.

# చిలగడదుంపలను ఇలా తింటున్నారా..? అయితే షుగర్ లెవల్స్ పెరుగుతాయి జాగ్రత్త..!

మన ఆరోగ్యానికి మేలు చేసే దుంప జాతి ఆహారాల్లో చిలగడదుంపలు కూడా ఒకటి. ఇవి మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఇవి సహజంగానే తీపి రుచిని కలిగి ఉంటాయి. వీటిలో విటమిన్ ఎ, విటమిన్ సి, మాంగనీస్ వంటి పోషకాలతో పాటు ఫైబర్ కూడా అధికంగా ఉంటుంది. చిలగడదుంపలను తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. జీర్ణ సమస్యలు తగ్గుతాయి. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు వచ్చే అవకాశం కూడా తక్కువగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. వీటిని కాల్చుకుని, వేయించి, ఉడికించి అనేక రకాలుగా ఆహారంగా తీసుకుంటూ ఉంటారు. అయితే వీటిని వండే విధానమే రక్తంలో చక్కెర స్థాయిలను ప్రభావితం చేస్తుందని నిపుణులు తెలియజేస్తున్నారు. వాటిని ఎక్కువగా ప్రాసెసింగ్ చేయడంతో పాటు కొన్ని వంట పద్ధతుల కారణంగా చిలగడదుంపల గ్లైసెమిక్ ఇండెక్స్ పెరుగుతుందని అలాంటి సమయంలో వాటిని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయని నిపుణులు సూచిస్తున్నారు.



### వేయిస్తే చక్కెరతో సమానం..

చిలగడదుంపను వండే విధానం గ్లైసెమిక్ ఇండెక్స్ ను ఏవిధంగా ప్రభావితం చేస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం. చిలగడదుంపను కాల్చి వంట చేస్తూ ఉంటారు. తొక్క తీసి కాల్చడం వల్ల దీని గ్లైసెమిక్ ఇండెక్స్ 94 వరకు చేరుకుంటుంది. తద్వారా ఇవి అధిక గ్లైసెమిక్ ఇండెక్స్ ఆహారాల్లో చేరిపోతాయి. కాల్చిన చిలగడదుంపలతో పాటు తెల్లబియ్యం, బంగాళాదుంపలు వంటి వాటిని కలిపి తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు మరింత పెరుగుతాయి. కాల్చిన చిలగడదుంపలు ఆరోగ్యానికి మేలు చేసేవే అయినప్పటికీ షుగర్ వ్యాధి గ్రస్తులు వీటిని కాల్చి తీసుకోకపోవడమే మంచిది. అలాగే చిలగడదుంపలను వేయించడం కూడా మంచిది కాదు. వేయించడం వల్ల వాటిలో ఉండే స్టార్చ్ నిర్మాణం మారుతుంది. వేయించడం వల్ల ఇవి చక్కెరతో సమానంగా మారిపోతాయి. అంతేకాకుండా వేయించడం వల్ల నూనె కారణంగా వచ్చే అధిక క్యాలరీలు కూడా శరీరంలోకి వెళ్తాయి. దీంతో ఆరోగ్యప్రయోజనాలు తగ్గుతాయి. రక్తంలో చక్కెర, బరువు పెరిగే అంశాలను దృష్టిలో ఉంచుకుని వీటిని వేయించి తీసుకోకపోవడమే మంచిది.

### ఉడికించి తినడం మంచిది..

చిలగడదుంపలను ఉడికించి తీసుకోవడం అన్నింటి కంటే మంచి పద్దతని నిపుణులు చెబుతున్నారు. ఉడికించడం వల్ల చిలగడదుంపలు సాధారణం నుండి మధ్యస్థ గ్లైసెమిక్ సూచికలోకి వస్తాయి. ఇవి గ్లూకోజ్ స్థాయిలను కూడా ఎక్కువగా ప్రభావితం చేయవు. ఎక్కువ సమయం ఉడికించడం వల్ల వాటి స్టార్చ్ నిర్మాణంలో మార్పులు వస్తాయి. అలాగే ఉడికించడం వల్ల ఇవి నెమ్మదిగా జీర్ణమవుతాయి. రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా పెరుగుతాయి. కనుక షుగర్ వ్యాధి గ్రస్తులతో పాటు ఇతరులు కూడా వీటిని ఉడికించి తీసుకోవడమే మంచిదని నిపుణులు చెబుతున్నారు.

అలాగే వీటిని బేక్ చేసి కూడా తీసుకోవచ్చు. బేక్ చేయడం వల్ల ఇవి మధ్యస్థ గ్లైసెమిక్ సూచికలోకి వస్తాయి. వీటిని ఫైబర్ అధికంగా ఉండే కూరగాయలు లేదా ప్రోటీన్ తో కలిపి తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరగకుండా ఉంటాయి. చిలగడదుంపలు ఆరోగ్యానికి మేలు చేసేవే అయినప్పటికి వీటిని వండే విధానంలో వచ్చే తేడాల వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతాయని వైద్యులు చెబుతున్నారు. చిలగడదుంపలను కాల్చి, వేయించి తీసుకోవడానికి బదులుగా ఉడికించి, బేక్ చేసి తీసుకోవడం వల్ల మన ఆరోగ్యానికి మరింత మేలు కలుగుతుందని వారు సూచిస్తున్నారు.

